TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 110 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, మార్చి 21, 2024 | పేజీలు : 04 | వెల రూ. 5.00/-

## తెలుగు రాష్ట్రాల్లో.. ఒకే దఫా ఎన్నికలు





### సెటిలర్లంతా సొంతూళ్లలో ఓట్లేస్తారా లెక్కలు వేసుకుంటున్న టిడిపి, వైసిపిలు

2

**హైదరాబాద్/విజయవాడ,మార్చి20(పీపుల్స్ మోటివేషన్:**

తెలంగాణలో ఉన్న ఓటర్లు ఆంధ్రాకు వెళ్లి ఓటేయకుండా చూడాలన్న బెంగ లేకుండా పోయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకేదఫా ఎన్నికలు జరుగనుండడంతో ఇటువారు అటు..అటువారు ఇటు వచ్చి ఓటేసే చాన్స్ లేకుండా పోయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒకే రోజు పోలింగ్ నిర్వహించేలా ఎన్నికల కమిషన్ ప్రకటించింది. దీంతో ఈ రెండు రాష్ట్రాల్లో ఒకే విడత పోలింగ్ జరిగితే లాభం ఎవరికి, నష్టం ఎవరికి అన్న చర్చ రాజకీయ వర్గాలలో జోరుగా జరుగుతోంది. ఈ రెండు రాష్ట్రాలకు నాలుగవ విడతలో మే 13న పోలింగ్ జరుగుతుంది. ఏపీలో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ, ఏపీలకు ఒకేసారి పోలింగ్ జరుగుతుండడంతో ఆంధ్రా సెటిలర్లు తమకు రాజకీయ ప్రయోజనాలు ఎక్కడ ఎక్కువగా ఉంటే అక్కడకే వెళతార?. ముఖ్యంగా ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతుండడంతో ఆంధ్రాకు చెందిన కమ్మ, కాపు సెటిలర్లు ఎక్కుడా టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి గెలుపు కోసం అక్కడకు వెళ్లి ఓట్లు వేస్తారని, వారికి చంద్రబాబు సీఎం కావడం మొదటి ప్రాధాన్యతగా ఉంటుందని చెబుతున్నారు.

## ఎన్నికల సన్నద్ధతపై సిఎస్ సమీక్ష

**అమరావతి,మార్చి20(పీపుల్స్ మోటివేషన్):** ఏపీలో మే 13న అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సన్నద్ధతపై ఏపీ సీఎస్ కేఎస్. జవహర్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సన్నాహక ఏర్పాట్లుపై సమీక్ష చేపట్టారు. రాష్ట్ర సచివాలయంలో సీఎస్ కెఎస్. జవహర్ రెడ్డి, డీజీపీ కేవి.రాజేంద్రనాథ్ రెడ్డి, సీఈవో ముకేశ్ కుమార్ మీనాలు సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో సైబర్ సెక్యూరిటీ, ఐటీ, స్వీప్, శాంతి భద్రతలు, సెక్యూరిటీ, కమ్యునికేషన్ ఎ÷-లాన్, కంప్లైంట్ రిడ్రస్సల్, ఓటరు హెల్ప్ లైన్, పోలింగ్ కేంద్రాల్లో కనీసం సౌకర్యాలు వంటి అంశాలపై సమీక్ష చేయనున్నారు.

## ఇద్దరు చిన్నారులతో తల్లి ఆత్మహత్య

**అనంతపురం, మార్చి20(ఆర్ఎన్ఎ) :**

అనంతపురం జిల్లాకు చెందిన ముగ్గురు కర్ణాటక లో ఆత్మహత్య చేసుకున్న ఘటన విషాదం నింపింది. కర్ణాటకలోని మలసంద్రం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో ఇద్దరు చిన్నారులను ఓ తల్లి మంటలో వేసి ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. మృతులు అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలం రంగచేడు వాసులుగా గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746


## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

### ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు

### ముఖ్య ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనా

**విజయవాడ, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనా అన్నారు. ఇప్పటి వరకు 46 మంది వాలంటీర్లు, ఒప్పంద ఉద్యోగులను విధుల నుంచి తొలగించామన్నారు. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గంటే తీవ్ర చర్యలు ఉంటాయని మరోమారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 144 సెక్షన్ అమలవుతోందని, ఎలాంటి కార్యక్రమం అయినా అనుమతులు తీసుకోవాల్సిందేనని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు 392 దరఖాస్తులు పరిష్కరించాం. వాలంటీర్లు, ఒప్పంద ఉద్యోగులపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ భవనాలపై నేతల ఫొటోలు, ప్రకటనలు తొలగించాలని ఆదేశించాం. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులతో కలిసి తిరగకూడదు. ఎప్పటికప్పుడు ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తుంది. సీ విజిల్ యాప్‌లో నమోదైన ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటున్నాం. సీ విజిల్ ద్వారా ఎవరైనా ఫొటో, వీడియో తీసి పంపవచ్చు. ఇప్పటి వరకు 1.99 లక్షల పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్‌లు తొలగించాం. 385 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. 3 రోజుల్లో రూ.3.39 కోట్ల విలువైన నగదు, మద్యం స్వాధీనం చేసుకున్నాం. ప్రస్తుతం తనిఖీల్లో 173 బృందాలు పాల్గొంటున్నాయి. పవన్ కల్యాణ్ గాజు గ్లాసు చూపించిన అంశంపై నిషేధం లేదు. ఎవరైనా రాజకీయ ప్రకటనలు చేసుకోవచ్చు. పూర్తిగా పరిశీలించి అంశం ఆధారంగా నిర్ణయం ఉంటుంది. రాజకీయ హింస జరగకుండా చూడాలన్నదే మా లక్ష్యం. హింస రహిత, రీపోలింగ్ లేని ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గిద్దలూరు, ఆళ్లగడ్డలో రాజకీయ హత్యలు జరిగాయి. ప్రకాశం, నంద్యాల, పల్నాడు ఎస్పీలతో మాట్లాడుతాం. ఎస్పీల వివరణతో పాటు నివేదిక చూశాక చర్యలు తీసుకుంటాం. డీఎస్సీ వాయిదా వేయాలని వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చాయి. డీఎస్సీ నియామకంపై ఎన్నికల కమిషన్‌కు పంపిస్తున్నాం. ఈసీ నుంచి అనుమతి వస్తేనే డీఎస్సీ పరీక్ష జరుగుతుందని సీఈవో స్పష్టం చేశారు.




ఆంధ్రప్రదేశ ఓపన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

A.P. OPEN SCHOOL SOCIETY

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఒక్కో అడుగు.. అభివృద్ధి వైపు పరుగు !

వందరోజుల పాలనలో సిఎం రేవంత్ రెడ్డి హామీల అమలుకు చేస్తున్న కృషి అభినందనీయం. అవే ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఫలిస్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరిస్తాయి. ప్రధానంగా తెలంగాణలో ఓ రకంగా చెప్పాలంటే అవినీతికి తావు లేకుండా..స్వేచ్ఛకు భంగం కలగకుండా చూసుకుంటు న్నారు. ఇదే పద్దతిలో పోతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తే రేవంత్ రెడ్డికి ఢోకా ఉండదు. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నంతలో రేవంత్ అభివృద్ధికి కసరత్తు చేస్తూనే ఉన్నారు. ఎందుకంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవస్థలను కూల్చింది. అప్పులకుప్పగా చేసింది. జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. ఈ క్రమంలో అధికారం చేపట్టిన రేవంత్ నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేయాల్సి వస్తోంది. అయితే అప్పుల గురించి, అవినీతి గురించి ప్రజలు ఆలోచించకుండా...చర్చించకుండా ఉండేలా..బిఆర్ఎస్ కొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతోంది. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ఎలా అమలు చేస్తారని పొద్దున లేచింది మొదలు విమర్శలకు దిగుతు న్నారు. గ్రామాల్లో ప్రజలు ఛీత్కరించుకుంటున్నా.. పట్టించుకోవడం లేదు. తాజా పరిణామాలను గమనిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కక పోవచ్చు. ఇవన్నీ చక్కదిద్దుకుంటూనే వచ్చే పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా సిఎం రేవంత్ అడుగులు వేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ముందుచూపు తో ప్రజల సహకారంతో సుస్థిర అభివృద్ధికి ప్రణాళికను రూపొందించుకోగలిగింది. అన్ని వర్గాల సంక్షేమం, అన్ని రంగాల అభివృద్ధికి ఆలంబనగా నిలిచేలా ప్రయత్నాలు మొదలు పెట్టింది. తెలంగాణ అభివృద్దే లక్ష్యమని హామీనిచ్చిన.. మేరకు ప్రభుత్వం అదే దిశగా అడుగులు వేస్తున్నది. ఎన్నికల హామీల అమలు, అభివృద్ధి, సంక్షేమం, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అనేక అంశాల మీద సిఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఆయన వేస్తున్న అడుగులే ఇందుకు నిదర్శనంగా చూడాలి. అయితే అంతకు మించిన అవలక్షణాలు ఇప్పుడు బిఆర్ఎస్‌లో బయటపడడం ప్రజల్లో ఉన్న భరోసాను కోల్పోతోంది. ప్రధానంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష పత్రాల లీకేజీ, గతంలో ఇంటర్ పరీక్షల విధానం, ధరణి సమస్యలు, ప్రాజెక్టుల నిర్వాసితుల పట్ల నిరంకుశ వైఖరి వంటివన్నీ బిఆర్ఎస్ అనుసరించిన ఈ విధానాల పట్ల ప్రజల్ల తీవ్ర ఆగ్రహం ఉంది. ఇవన్నీకూడా కావాలని చేసినట్లుగా ఉండడంతో బిఆర్ఎస్ నిర్లక్ష్యాన్ని ప్రతిఫలించింది. ఇలాంటి సందర్భాల్లో కఠినంగా వ్యవహరించిన ధాఖలాలు లేవు. అందుకే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి గూడుకట్టుకుంది. కెసిఆర్ అప్పులు చేసి అవి ప్రజలకు తెలియకుండా..ఆస్తులు సృష్టించామని చెబుతూ వచ్చారు. సంక్షేమ పథకాల రూపకల్పనలో తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని బాకాలు ఊదారు. రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకమంటూ లేదని ఊరూవాడా ప్రచారం చేసుకున్నారు.. తెలంగాణ ఏర్పడక ముందున్న పరిస్థితులను పోలిస్తే గతంలో కన్నా మెరుగైన విధంగానే అభివృద్ధి, సంక్షేమం కోసం తీవ్రంగా కసరత్తు జరుగుతోందన్న భ్రమలు కల్పించారు. మంచిని మంచిగా.. చెడును చెడుగా చూడాలన్న భావనతో విశ్లేషిస్తే గానీ అసలు నిజాలు బయటపడలేదు. అందుకే గత పాలనకు భిన్నంగా రేవంత్ రెడ్డి తన వందరోజుల పాలనలో అభివృద్ధి సంక్షేమాలకు సమప్రాధాన్యమిస్తూ ముందుకుపోతున్న విధానాన్ని ఆచరణలో ప్రతిఫలించింది. ఆదాయ వనరులు పడిపోయిన పరిస్థితుల్లో కూడా మున్నెన్నడూ లేనిస్థాయిలో ఇచ్చిన హామీల అమలుతో ప్రజలకు అండగా ప్రభుత్వం నిలిచింది. ప్రభుత్వం సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నది. నిధుల కేటాయింపుల్లో సర్వజన సంక్షేమం కనిపిస్తున్నది. గ్రామీణ ఆర్థిక వికాసం లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమాలను ప్రోత్సహించేదిగా ఉంటున్నాయి. విద్య, వైద్య రంగాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రయత్నం కనిపిస్తున్నది. మూసీ సుందరీకరణ, మెట్రో రైలు, రీజినల్ రింగ్‌రోడ్‌లాంటి వాటికి ప్రాధాన్యమిస్తున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకు తగిన ప్రాధాన్యం లభించింది. సమాజంలోని అన్నివర్గాల సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న దనడానికి చేపట్టిన కార్యక్రమాలను నిదర్శనంగా చూడాలి. వెనుకబడిన, నిమ్న వర్గాల అభ్యున్నతిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. మహిళలకు వడ్డీలేని రుణాలు మొదలు బీసీలు, ఎంబీసీల కోసం భారీగా నిధులు కేటాయిస్తోంది. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నారు. అభివృద్ధికోసం అవసర మైన నిధులతో అభివృద్ధి ప్రణాళికను రూపొందించారు. ఇకపోతే రైతులకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపట్టింది. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యమిచ్చింది. సాగునీటి పారుదల రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. మొత్తంగా అభివృద్ధికి వెనకడుగు వేసేది లేదని నిరూపించు కునేలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. పేపర్ లీకేజ్ గత ప్రభుత్వ అక్రమాలు, అన్యాయాలపై ఉక్కు పాదం మోపాలి. ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచిందన్న భావన వచ్చేలా కృషి జరగాలి. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రెఫరెండమని సిఎం రేవంత్ ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా కార్యాచరణ కూడా మొదలు పెట్టారు. మంచి చేస్తే ప్రజలు ఎప్పుడూ గుండెల్లో పెట్టుకునే చూస్తారు. ఈ ఒక్కటి గ్రహించి ముందుకు సాగితే తిరుగు ఉండదు.

## జగన్‌ను మరో రెండుసార్లు గెలిపించుకోవాలి

**అమరావతి, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):**

దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నాయని వైసీపీ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. పేద వర్గాల కోసం చిత్త శుద్ధితో జగన్ పరిపాలన చేస్తున్నారు.. ఏపీలో జగన్ రాజ్యసభ సీట్లు కూడా బీసీలకు ఇచ్చారు.. జగన్ ధైర్యం వల్లే ఇది సాధ్యమని పక్క రాష్ట్రాల నేతలు అంటున్నారు అని ఆయన చెప్పుకొచ్చారు. ఎమ్మెల్సీ, మంత్రి, రాజ్యసభ పదవుల్లో మెజార్టీ శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చినఘనత జగన్ దే అని తెలిపారు. జగన్ ను మరో రెండు సార్లు గెలిపించుకోవాల్సి ఉంది.. జగన్ ఓ సంఘ సంస్కర్త అంటూ ఎంపీ ఆర్. కృష్ణయ్య కొనియాడారు. ఇక, బీసీలను ఓటు బ్యాంక్ గా చూడని వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని వైసీపీ తూర్పు ఇంఛార్జి దేవినేని అవినాష్ అన్నారు. రాజ్యాధికారం బీసీలకు ఇవ్వాలనేది జగన్ లక్ష్యం అని చెప్పారు.

# రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకే దఫా ఎన్నికలు

- **సెటిలర్లంతా సొంతూళ్లలో ఓట్లేస్తారా**
- **లెక్కలు వేసుకుంటున్న టిడిపి, వైసిపిలు**

**హైదరాబాద్/విజయవాడ, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో ఉన్న ఓటర్లు ఆంధ్రాకు వెళ్లి ఓటేయకుండా చూడాలన్న బెంగ లేకుండా పోయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకేదఫా ఎన్నికలు జరుగనుండడంతో ఇటువారు అటు..అటువారు ఇటు వచ్చి ఓటేసే చాన్స్ లేకుండా పోయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒకే రోజు పోలింగ్ నిర్వహించేలా ఎన్నికల కమిషన్ ప్రకటించింది. దీంతో ఈ రెండు రాష్ట్రాల్లో ఒకే విడత పోలింగ్ జరిగితే లాభం ఎవరికి, నష్టం ఎవరికి అన్న చర్చ రాజకీయ వర్గాలలో జోరుగా జరుగు తోంది. ఈ రెండు రాష్ట్రాలకు నాలుగవ విడతలో మే 13న పోలింగ్ జరుగుతుంది. ఏపీలో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ, ఏపీలకు ఒకేసారి పోలింగ్ జరుగుతుండడంతో ఆంధ్రా సెటిలర్లు తమకు రాజకీయ ప్రయోజనాలు ఎక్కడ ఎక్కువగా ఉంటే అక్కడకే వెళతార?. ముఖ్యంగా ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతుండడంతో ఆంధ్రాకు చెందిన కమ్మ, కాపు సెటిలర్లు ఎక్కుడా టీడీపీ- జనసేన-బీజేపీ కూటమి గెలుపు కోసం అక్కడకు వెళ్లి ఓట్లు వేస్తారని, వారికి చంద్రబాబు సీఎం కావడం మొదటి ప్రాధాన్యతగా ఉంటుందని చెబుతున్నారు. రాలయసీమ ప్రాంతానికి చెందిన రెడ్లు జగన్ కోసం అక్కడకు వెళ్ల ఓట్లు వేస్తారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో ఈ రెండురాష్ట్రాల్లో ఒకే విడత పోలింగ్‌పై చర్చ జరుగుతోంది. గతంలో తెలంగాణ, ఏపీలకు రెండు విడతలుగా పోలింగ్ జరిగేది. తెలంగాణ మొత్తం ఒక విడతలో, ఏపీ మొత్తం మరో విడతలో పోలింగ్ జరిగేది. దీంతో ఏపీ నుంచి హైదరాబాద్ చుట్టు పక్కల సెటిల్ అయిన వాళ్లు తెలంగాణ, ఏపీ రెండు చోట్ల ఓటు వేసేవారన్న ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా ఓటర్ ఐడీ కార్డుకు ఆధార్ అనుసంధానం చేస్తే డూప్లికేషన్ లేకుండా పోయేది.. కానీ ఆధార్ అనుసంధానం లేక పోవడంతో రెండు, మూడు చోట్ల ఓటరుగా నమోదు చేసుకున్న వాళ్లను ఎన్నికల కమిషన్ గుర్తించలేక పోతున్నది. దీంతో అనేక మంది తాము పని చేసే చోట, తమ సొంత గ్రామం వద్ద ఇలా రెండు చోట్ల ఓటర్‌గా నమోదు చేసుకుంటున్నారు. ఇలా ఓ టరుగా నమోదు చేసుకున్న చాలా మంది సెటిలర్లు రెండు విడతలుగా పోలింగ్ జరగడంతో రెండు చోట్ల ఓట్లు వేసేవారన్న సందేహాలు ఉన్నాయి. ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చి నగరంతోపాటు శివారు నియోజక వర్గాలలో భారీ సంఖ్యలో సెటిల్ అయ్యారు. ఇలా జీహెచ్ ఎంసీ పరిధిలోని 25 అసెంబ్లీ నియోజక వర్గాలలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలలో వీరి పట్టు ఎక్కువగా ఉందని తెలుస్తోంది. ఆంధ్రా ప్రాంతం నుంచి వచ్చి సెటిల్ అయిన వాళ్లు చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గాలలో ప్రభావితం చూపే అవకాశం ఉందని రాజకీయవర్గాలు తరచూ ఆందోళన వ్యక్తం చేస్తూంటాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారణంగా సెటిలర్లు ఓటు వేయక పోవడమేనన్న చర్చ రాజకీయ వర్గాలో జరుగుతోంది. హైదరాబాద్‌లో సెటిల్ అయిన వాళ్లలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లు ఓటు వేయడానికి సొంత ఊర్లకు వెళ్లారని, ఆంధ్రా సెటిలర్లు ఇక్కడే ఓటు వేశారని, అందుకే సెటిలర్లు ఎక్కువగా బీఆరెస్‌కు ఓట్లు వేయడంతో కాంగ్రెస్ ఓడిందన్న అభిప్రాయం ఆ పార్టీ వర్గాలలో వ్యక్తమవుతోంది. ఇటీవల ఏపీలో ఓటర్ల జాబితా అంశం వివాదాస్పదం అయింది. డబుల్ ఓటర్లు ఉన్నారని వైసీపీ, ఫేక్ ఓటర్లు ఉన్నారని టీడీపీ ఆందోళనలు చేశాయి. ఈ అంశంపై న్యాయస్థానాల వరకూ వెళ్లి పోరాడారు. గతంలో తిరుపతి, బద్వేలు, ఆత్మకూరు ఉపఎన్నికల సందర్భంగా పెద్ద ఎత్తున ఫేక్ ఓటర్లను తీసుకు వచ్చి ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. ఫేక్ ఓటర్ల అంశంపై ఓ ఐఏఎస్ పైనా వేటు పడింది. పలువురు అధికారులపైనా వేటు పడింది. ఈ వివాదం ఇంకా కొనసాగుతోంది. అదే సమయంలో వైసీపీ హైదరాబాద్ లో ఉన్న డబుల్ ఓటర్ల గురించి ఫిర్యాదు చేశారు. అయితే దొంగ ఓటర్ల బస్సులు ఎక్కువగా వచ్చింది తమిళనాడు వైపు నుంచేనని గుర్తించారు. ఇప్పుడు కూడా తమిళనాడు..ఏపీలో ఒకేసారి ఎన్నికలు జరగడం లేదు. అందువల్ల తమిళనాడు నుంచి ఓట్లేయడానికి దొంగ ఓటర్లు వచ్చే వీలుంది. దీనిని ఇసి ఎలా అరికడుతుందో చూడాలి.

## సిఎంగా రేవంత్‌కు తొలి పరీక్ష

**దాపాదాస్ మున్షీకి సైతం పరీక్షనే**

**హైదరాబాద్,మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీగా దీప్ దాస్ మున్షీ , ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎదుర్కోనున్న తొలి ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికలను ఆ ఇద్దరు నేతలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఇక 14 స్థానాలు పక్కా అంటున్న కాంగ్రెస్ నేతల ఎ÷-లాన్ వర్కవుట్ అవుతుందో లేదో చూడాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నుండి పోటీ కోసం భారీ డిమాండ్ ఏర్పడింది. టికెట్ల కోసం అధిష్ఠానం చుట్టూ ఆశావాహులు చక్కర్లు కొడుతున్నట్లు తెలుస్తోంది. పక్క పార్టీల నేతలు సైతం హస్తం పార్టీ నుండి పోటీ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. పలు పార్టీల కీలక నేతలు ఏఐసీసీ నేతలతో చర్చలు జరుపుతూ తాము ఆశించిన టికెట్ ఇస్తే కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి సిద్దమని చెబుతున్నట్లు సమాచారం. మరోవైపు ఇండియా కూటమిలో భాగంగా ఉన్న తమకు ఒక్కో సీటు ఇవ్వాలని సీపీఐ, సీపీఎం అడుగుతున్నట్లు సమాచారం.లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమైంది. ఈ క్రమంలో కనీసం 14 సీట్లు గెలవడమే లక్ష్యంగా పావులు కదులుతున్న కాంగ్రెస్ పార్టీ..గెలవడానికి కావాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది. పక్కా వ్యూహంతో అసెంబ్లీ ఎన్నికల టార్గెట్ అందుకున్న విధంగానే తెలంగాణ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే వ్యూహం అమలు పరచాలని భావిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ మొదలు పెట్టిందనే చెప్పాలి. ఫిబ్రవరి 2 న జరిగిన ఇంద్రవెల్లి బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం మోగించారు. ఇక ఆ తర్వాత జరిగిన కొస్గి సభలో పార్లమెంట్ ఎన్నికల టా÷-గ్గ÷ట్‌ను రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకే లోక్‌సభ ఎన్నికల విషయంలో అన్ని పార్టీల కంటే స్పీడ్‌గా హస్తం పార్టీ ఉంది. ఆశావహుల నుండి అప్లికేషన్లు స్వీకరించిన కాంగ్రెస్ వాటిని వడబోసే పనిలో ఉంది. అభ్యర్థుల ఎంపిక బాధ్యత పూర్తిగా రేవంత్ పై పెట్టిన అధిష్ఠానం గెలుపు గుర్రాలను సెలెక్ట్ చేయమని ఆదేశించింది. ఇప్పటికే మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిని ప్రకటించిన రేవంత్ మరో 16 మందిని కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ ప్రకటించడానికి కసరత్తు చేస్తోంది. సీట్ల ఎంపికలో గెలుపు గుర్రాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకోవాలని రేవంత్ భావిస్తున్నారు. దానిలో భాగంగా బీసీలకు నాలుగు టికెట్లు ఇచ్చే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఇదిలావుంటే, కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ కొనసాగుతోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ నుండి కీలక నేతలు వరుసగా కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ఇప్పటికే మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఆయన సతీమణి ప్రస్తుత వికారాబాద్ జెడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కార్పొరేటర్ బాబా ఫసియోద్దిన్, బొంతు శ్రీదేవి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, దానం నాగేందర్, రంజిత్ రెడ్డి,తదితరులు కాంగ్రెస్ గూటికి చేరారు. పలు పార్టీల చాలా మంది కీలక నేతలు ఏఐసీసీ నేతలతో టచ్ లో ఉన్నారని పార్లమెంట్ ఎన్నికలలోపే వారంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతారని సమాచారం. ఇక ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో ఉపయోగపడతాయని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

## ఎన్నికల్లో తలదూర్చిన వలంటీర్‌పై వేటు

**కడప, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):**

వాలంటీర్లను ఎన్నికల ప్రచారంలో దూరంగా ఉంచాలంటూ ఎన్నికల సంఘం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ కొన్ని చోట్ల వాలంటీర్లు ప్రచారంలో పాల్గొంటూనే ఉన్నారు. దీంతో ఈసీ చర్యలకు దిగింది. పొద్దుటూరులో వెంకట ధనుంజయ్ అనే వాలంటీర్‌పై ఎన్ని కల అధికారులు వేటు వేశారు. 38 వ వార్డులో మంగళవారం వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు ఎన్నికల ప్రచారంలో వాలంటీర్ పాల్గొన్నారు. దీంతో వాలంటీర్‌ను విధుల నుంచి తొలగిస్తూ పురపాలిక కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ధనుంజయ్ ప్రొద్దుటూరులోని 18వ సచివాలయం పరిధిలో వాలంటర్‌గా పనిచేస్తున్నారు.

## ఈశ్వరార్పణమే సంకల్పం! (ఆధ్యాత్మికచింతన)

**తిరుమల, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):**

ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నం రుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు.హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు- హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!

## టిఫిన్ సెంటర్‌లో సిలిండర్ పేలుడు

- **మంటల్లో పూర్తిగా దగ్ధమైన షాపు**
- **పేలుడు ధాటికి పరుగులు తీసిన జనం**

**హైదరాబాద్, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):**

నగరంలో మరోచోట పేలుడు సంభవించింది. వనస్థలిపురం రైతుబజార్ సమీపంలో పేలుడు సంభవించడంతో శబ్దానికి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వనస్థలిపురం రైతుబజార్ సమీపంలో పెను ప్రమాదం తప్పింది. పెట్రోల్ బంక్ ముందు ఉన్న బ్రెడ్ ఆమ్లెట్ షాప్‌లో బుధవారం సాయంత్రం గ్యాస్ సిలిండర్ పేలింది. పేలుడు శబ్దానికి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మంటల్లో షాపు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో.. ఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. గ్యాస్ సిలిండర్ పేలిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రైతుబజార్ సమీపంలో పెట్రోల్ బంక్ ముందు టిఫిన్, స్నాక్స్ షాప్ నిర్వహిస్తున్నారు. బుధవారం సాయంత్రం ఆ షాప్‌లో ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలింది. మంటలు చెలరేగి షాపు పూర్తిగా దగ్ధమైంది. షాప్ నిర్వాహకుడు, స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటల్ని ఆర్పివేశారు. గ్యాస్ సిలిండర్ పెద్ద శబ్దంతో పేలడంతో స్థానికులు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

గురువారం । మార్చి । 21 । 2024




# చంద్రబాబు మీద నమ్మకం ఉంది... బీ ఫామ్ నాకే వస్తుంది






- చంద్రబాబు నాయుడు పరిశీలన చేసి న్యాయం చేస్తారు..
- ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

**డోన్, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈ రోజు ప్యాపిలి పట్టణంలో ప్యాపిలి మండలం టిడిపి నాయకులతో కలిసి నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ...రెండున్నర సంవత్సరాల కిందట తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నన్ను ఇంచార్జ్ గా ప్రకటించిన తరువాత జలదుర్గం, ప్యాపిలి లో నన్ను అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. అంతకు ముందు డోన్ నియోజకవర్గంలో ఎవరైతే పని చేశారో కె.యి, కోట్ల కుటుంబాలను వారి ఇళ్ళకు వెళ్ళి డోన్ నియోజకవర్గంకు రమ్మని అడగటం జరిగిందని, వాళ్ళు మేము రమని చెప్పిన తరువాతనే కె.యి.ప్రతాప్ అన్న చంద్రబాబు నాయుడు దగ్గరకు తీసుకెళ్ళి మాట్లాడిన తరువాత నన్ను ఇంచార్జ్ గా ప్రకటించడం జరిగింది. నేను రెండున్నర సంవత్సరాలు పని చేసిన తరువాత కెయి, కోట్ల కుటుంబాలు మేమే ఉండాలనే ఉద్దేశ్యంతో ఆరెండు కుటుంబాలు ఏకమై నాకు టికెట్ రాకుండా చేశారని అన్నారు. అయినప్పటికీ ఇప్పటికైనా నారా చంద్రబాబు నాయుడు పైన పూర్తి నమ్మకం ఉందని, మరలా డోన్ నియోజకవర్గం పై చంద్రబాబు నాయుడు పునఃపరిశీలన చేసి డోన్ నియోజకవర్గ బీ ఫామ్ నాకే ఇస్తారని నమ్మకం ఉందని అన్నారు. అదేవిధంగా తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు, మీ నిర్ణయం మేరకు ముందుకు పోతానని అన్నారు.ఈ సమావేశంలో ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి చిన్న సుంకయ్య, ఎర్రగుంట్లపల్లె వేంకటేశ్వర రెడ్డి, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి మెట్టుపల్లె సుదర్శన్, అంకిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దానం మధుసూదన్ మరియు ప్యాపిలి మండలం నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తున్న ఎస్ఆర్ జూనియర్ కాలేజ్

- విద్యార్థుల అడ్మిషన్ వేటలో ఎస్ఆర్ జూనియర్ కళాశాల యాజమాన్యం
- పదవ తరగతి పరీక్షలు అయిపోకముందే దాదాపుగా 200 ల అడ్మిషన్లు చేసినట్టు సమాచారం
- ఒక అడ్మిషన్ కి 5 నుంచి 10 వేల కమీషన్..
- ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖతారు..
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఆర్ఐఓ
- ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు




**కర్నూలు, మార్చి 19 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్ర మొత్తం మీదుగా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ పూర్తి చేసుకొని జేఈఈ మెయిన్స్ నీట్ అంటూ ద్వితీయ సంవత్సరం అడ్మిషన్లు ఒకవైపు అలాగే పదవ తరగతి ఎగ్జామ్స్ కూడా షెడ్యూల్ విడుదల చేసిన రోజు నుంచి ప్రస్తుతం ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపుగా 30,753 మంది ఎగ్జామ్స్ రాస్తున్న విద్యార్థులను ఎజెండాగా పెట్టుకొని కేవలం ఉమ్మడి కర్నూలు జిల్లాలో మాత్రమే 30 నుంచి 40 మందికి పైగా పిఆర్ఓ లతో నిరుపేద కుటుంబాల యొక్క అడ్మిషన్ల వేటలో పిఆర్ఓ లకి అడ్మిషన్ కి ఐదు నుంచి పదివేల రూపాయల కమిషన్ ఆశలు చూపిస్తూ ఎస్సార్ కళాశాల యాజమాన్యం నిమగ్నమై ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల యొక్క ఫలితాలు విడుదల చేసేంతవరకు ఇంటర్మీడియట్ అడ్మిషన్ల యొక్క ఊసే వినపడకూడదని అలా అడ్మిషన్లు చేసేటువంటి జూనియర్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరిస్తున్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ నిరుపేద కుటుంబాల నుంచి ముందస్తు అడ్మిషన్లు అంటూ ఆశ చూయిస్తూ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు లేనిపోని ఆశలు కల్పిస్తూ విద్యార్థుల యొక్క జీవితాలలో వారి తల్లిదండ్రుల ద్వారా ఒత్తిడి తీసుకొచ్చి పిల్లలను భయభ్రాంతులకు చేస్తున్నాయి. ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఈ అడ్మిషన్ల పేర్లతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ మనం చూస్తూనే ఉన్నా ఇకనైనా ఉన్నతాధికారులు ఇటువంటి కళాశాలలు ఏవైతే ఉన్నాయో వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల జీవితాలను కాపాడాలని ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇలాంటి వాటిపై దృష్టి సారించాలని ఎంతోమంది తల్లిదండ్రులు వాపోతున్నట్లు సమాచారం.



## పద్మావతి దంపతులకు సన్మానము చేసిన పీహెచ్సీ సిబ్బంది



**దేవనకొండ, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ పీహెచ్సీ లో సూపర్వైజర్ గా పనిచేయుచున్న పద్మావతి ఈనెలలో పదవి విరమణ చేయు సందర్భంగా పీహెచ్సీ లో ఈ రోజు ఆమెను ఘనంగా సన్మానించినట్లు డాక్టరు విజయ భాస్కర్ తెలియజేశారు. ఇందులో భాగంగా పద్మావతి వారి భర్తను సిబ్బంది సన్మానించి ఆమె చేసిన సేవలును ఈ సందర్భంగా వ్యక్తులు కొనియాడారు. ఇందులో డాక్టర్లు రఘురామిరెడ్డి కళ్యాణ్ అతవుల్లా అరున జ్యోతి మరియు ఈశ్వరయ్య సాయిబాబా రంగస్వామి జయలక్ష్మి హనుమంతమ్మ శ్రీధర్ మరియు మిగతా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల ఘట్టం

**చెన్నై, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ఈనెల 20న బుధవారం ప్రారంభం అయ్యింది. 39 లోక్‌సభ నియోజకవర్గాల్లో నామినేషన్ల స్వీకరణకు ఆయా ప్రాంతాల్లో అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. ఇదిలావుంటే ఉత్తర చెన్నై నియోజకవర్గంలో పోటీ చేయదలచిన అభ్యర్థులు ఓల్డ్ వాషర్‌మెన్‌పేట, నెం.62 బేసిన్ బ్రిడ్జి రోడ్డులోని ఎన్నికల అధికారి కట్టా రవితేజ కార్యాలయంలో నామినేషన్లు సమర్పించాలి. సౌత్ చెన్నై అభ్యర్థులు అడయారు, నెం 115 డాక్టర్ ముత్తులక్ష్మి రోడ్డులోని ఎన్నికల అధికారి ఎంబీ అమిత్ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేయాలి. అదే విధంగా సెంట్రల్ చెన్నై అభ్యర్థులు షెనాయ్‌నగర్ నెం.36బీ పుల్లా అవెన్యూలోని ఎన్నికల అధికారి కేజే ప్రవీణ్‌కుమార్ కార్యాలయంలో నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్, కార్యాలయాలు, మున్సిపాలిటీ కార్యాలయాలలో ఎన్నికల అధికారులు నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈనెల 27వ తేదీ వరకు రోజూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్లు స్వీకరించే అధికారి కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకే అభ్యర్థి, ఆయన మద్దతుదారులు ప్రయాణించే వాహనాలను అనుమతిస్తారు. ఎన్నికల అధికారి కార్యాలయం లోపలకు అభ్యర్థి సహా ఐదుగురిని మాత్రమే అనుమతిస్తారు. మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ఎన్నికల అధికారి కార్యాలయాల్లోకి సిబ్బందిని తప్ప ఇతరులెవరినీ అనుమతించరు. అభ్యర్థులు తమ నామినేషన్లతోపాటు రూ.25 వేలను డిపాజిట్‌గా చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.12,500 చెల్లించాలి. ఎస్సీఎస్టీ అభ్యర్థులు వారి కులధ్రువీకరణ పత్రాలను నామినేషన్‌తోపాటే సమర్పించాలి. అభ్యర్థులు ఎన్నికల ఖర్చుకోసం నామినేషన్ దాఖలు చేయడానికి రెండు రోజులకు ముందే బ్యాంక్ ఖాతాను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి అభ్యర్థికి ఆయా నియోజకవర్గాలకు చెందిన పది మంది ఓటర్లు ప్రతిపాదన చేస్తూ సంతకాలు చేయాలి.

## వైసీపీ కీ షాక్ పార్టీ వీడిన మరో మాజీ ఎమ్మెల్యే





**కోడుమూరు, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్. కాంగ్రెస్ లో చేరిన మరో మాజీ ఎమ్మెల్యే. ఎన్నికల వేళ కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతున్నాయి. నిన్న నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ హస్తం కండువా కప్పుకోగా.. తాజాగా కోడుమూరు మాజీ ఎమ్మెల్యే %ఉ% మాజీ టీటీడీ పాలక మండలి సభ్యుడు పరిగెల మురళీకృష్ణ వారి అనుచరులు బుధవారం ఉదయం తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు ఏపీ.పీసీసీ ప్రెసిడెంట్ వైయస్ షర్మిల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మురళీకృష్ణ 2009లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి గెలిచారు. తర్వాత రాష్ట్ర విభజన అనంతరం 2014లో వైసీపీలో చేరారు. అనంతరం టీటీడీ పాలక మండలి సభ్యుడిగా పనిచేశారు. 2019లో వైసిపి సీటు ఆశించినప్పటికీ అప్పటి సమీకరణాల కారణంగా సీటు దక్కలేదు. ప్రస్తుతం 2024 ఎన్నికలలో అయినా సీటు వస్తుందని ఆశించినప్పటికీ జగనన్న మొండి చేయి చూపడంతో తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. మురళి కృష్ణ కి మంచి అనుచరుగణం, సౌమ్యుడు అందరికీ అందుబాటులో ఉండే నాయకుడని, సహాయంలో నేనున్నానంటూ ముందుకు వచ్చే నాయకుడని, ఇవన్నీ అతనికి కలిసొచ్చే అంశాలని కార్యకర్తలు పేర్కొంటున్నారు.

## వైసీపీ పార్టీ నీ వీడి టీడీపీ పార్టీలో చేరిక

**రుద్రవరం, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):-**



మండల కేంద్రమైన రుద్రవరం బెస్తకానికి చెందిన కేశవన పుల్లయ్య ముత్తగల సోమయ్య బోయిని పెద్ద ఓబులేషు అనాల్దాసు ఎర్రన్న కొండబోయిన రమేష్ ముత్యాల నడిపి ఉసెని పసుపు శివయ్య పాముల నాగేంద్ర ముత్తగాళ్ళ తిరుమలేశు, చిత్తులూరి చిన్నయ్య వీరితోపాటు బేస్తకాలానికి చెందిన మరో 20 కుటుంబాలు వైస్సార్సీపీ పార్టీ నీ వీడీ టీడీపీ పార్టీ లోకి చేరిక మంగళవారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని మాజీ మంత్రి వర్యులు భూమా అఖిల ప్రియా నివాసం వద్ద భూమా అఖిల ప్రియా తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బెస్త సాధికార కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండబోయిన బాలచంద్రదు ,మండల ప్రధాన కార్యదర్శి అల్లడి చంద్రశేఖర్,తాలూకా ఐటీడీపీ వైస్ ప్రసిడెంట్ మొల్క గుర్రప్ప,బండారు బాలరాజు,కొండబోయిన వెంకరమణ, కేశబోయినా సాంబశివుడు,కొండబోయిన శ్రీనివాసులు, గొడుగు నారాయణ,మల్లెసుడు, బీముడు, టీడీపీ వార్డు మెంబెర్ దస్తగిరి, కొండబోయిన తిరుపాలు,మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై అవగాహన సదస్సు



**మిడుతూరు, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలం వీపనగండ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో బుధవారం సచివాలయాధికారి రమణ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు . ఓటు హక్కును వినియోగించుకుంటే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకున్నట్లేనని, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు ఊపిరి వంటిదని ఆయన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ పోలీసు అధికారి రేవతి, డిజిటల్ అసిస్టెంట్ సందీప్, గ్రామ వాలంటరిలు మోష, షాలు, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation


## అన్నదాతల పాలిట శాపంగా మారిన సహకార సంఘం



**చెన్నారావుపేట, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):-**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ హామీ ఇవ్వగా రైతులకు రుణాలు ఇవ్వడానికి సుమారు 8 కోట్ల రూపాయలు సహకార సంఘం లో ఉన్నప్పటికీ రైతులకు రుణాలు ఇవ్వక రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కొత్త సభ్యులు రుణాల కొరకు ఎదురుచూడబట్టి సుమారు పది సంవత్సరాలు గడుస్తున్నా ఈరోజు వరకు కూడా వారికి రుణాలు దక్కడం లేదు. రైతులకు రుణాలు ఇవ్వవలసిన పాలకవర్గం వారి జేబులు నింపుకోవడానికి మార్కెట్ రేటుకు మించి భూములు కొనడం గోదాముల నిర్మాణం వైపే మొగ్గుచూపడం ఆశ్చర్యంగా ఉంది ఆని ఇట్టి విషయంపై డిసిఒ సంజీవరెడ్డి కి వివరణ కోరగా చెన్నారావుపేట సహకార సంఘం వారికి గోదాముల నిర్మాణానికి, భూమి కొనుగోలుకి సంబంధించి ఎటువంటి అనుమతులు లేవని తెలియజేశారు ఒకవేళ అటువంటి చర్యలు ఏమైనా సంఘం తరపున జరిగి ఉంటే పాలకవర్గాన్ని బర్తరఫ్ చేస్తానని కార్యదర్శిని విధుల నుండి తొలగిస్తానని తెలియజేశాడు. చెన్నారావుపేట రైతులు పంటల దిగుబడి లేక పంట నష్టాలతోటి కుదేలై ఉన్నందున రైతులకు 67 వ సాధారణ మహాసభ సమావేశం 26-03-24 మంగళవారం రోజు కంటే ముందుగానే ప్రతి సభ్యునికి అర్హతకు తగ్గట్టుగా పంట రుణాలు ఇవ్వాలని చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. ఇవ్వని పక్షంలో ఆదివారం నుండి నిరవధిక నిరాహార దీక్ష చెన్నారావుపేట సొసైటీ కార్యాలయం లో చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతులు దేశెట్టి రాజు, ఇరుకుల శ్రీను, జక్క వెంకటేశ్వర్లు, భూక్య బద్రు, చిలుకూరి నగేష్, సముద్రాల బిక్షపతి, నూనె వాసుదేవ్, రాదారపు ఏకాంబరం, వల్లజి శ్రీను, వంగపల్లి రాజు, ఇండ్ల సునీల్ ,తదితరులు పాల్గొన్నారు.

## నేడే ప్రపంచ అడవి దినోత్సవం (మార్చి 21)







భూమి పై జీవన చక్రాన్ని సమతుల్యం చేయడానికి అడవుల విలువలు ప్రాముఖ్యత మరియు సహకారం గురించి ప్రజలకు అవగాహన కల్పించ డానికి ప్రతి సంవత్సరం మర్చి 21 న ప్రపంచ అడవి దినోత్సవం జరుపుకుంటాం. అంతర్జాతీయ అటవీ దినోత్సవం 2024, 'అడవులు మరియు ఆవిష్కరణ' అనే థీమ్ తో జరుపుకుంటాము. అడవులు జీవకోటి కి ఆధారం మానవ మనుగడ సాగించాలి అంటే అడవుల పాత్ర మాటల్లో చెప్పలేనిది, సకాలంలో వర్షాలు పడాలి ఆన్న వాతావరణంలో కాలుష్యం ఏర్పడకుండా వుండాలి ఆన్న వాతావరణ సమతుల్యత కాపాడుకోవాలి ఆన్న అడవులే కీలకం. అడవులతోనే మానవుల మనుగడ ఆని తెలిసినా అడవుల రక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పర్యావరణ సమస్యలు ఉత్పనం అవుతున్నాయి, పట్టణాలు, వ్యవసాయం, ప్రాజెక్టులు, పరిశ్రమలు, రోడ్ల నిర్మాణం, పోడు వ్యవసాయం, గృహ నిర్మాణం, వంటి కారణాలతో అడవులు అంతరించి మానవ మనుగడ కు పర్యావరణ సమతుల్యతకు సవాల్ గా మారింది. పరుచుకున్న పచ్చదనం పారేటి సలయెళ్ళ గలగలలు, పక్షుల కిల కిల రాగాలు, తీరొక్క వన్య ప్రాణులు, నింగిని తాకేలా బారి వృక్షాలు. జీవరాశి మనుగడలో అత్యంత అవశ్యకాలో చెట్లది అగ్ర స్థానం, జీవన ఆధారమైన గాలి, ఆహారం, వాటి నుంచే లభ్యం అవుతాయి. సహజ సిద్దంగా ఏర్పడిన చెట్లను నరకడం, అడవులు అంతరించి పోవటం వలన జంతువులకు ప్రాణ సంకటంగా మారుతుంది, ఆహారం, నీరు, లభించక అడవులలో వుండవలసిన జంతువులు జనావాసలలో చొరబడుతున్న ఘటన అనేకము చూస్తున్నాం.ఈ రీతిగా అడవి సంపదను ద్వంసం చేయటం వలన అడవి ప్రాంతం నిర్మూలన వలన ఆ ప్రదేశం మొత్తం పొడి వాతావరణం ఏర్పడుతుంది,వాతావరణంలో తేమ తగ్గిపోవడం తో పాటు భూమి లో నీటి శాతం భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. అంతే కాకుండా భూమి సంయోగానీ తగ్గిస్తుంది, అడవులు అంతరించి పోతున్న క్రమం లోనే ప్రకృతి వైపరీత్యాలు మనిషిని అతలా కుతలం చేస్తున్నాయి. అడవులు ఇతర సహజ సిద్ధమైన వనరులకు నష్టం కలిగించడంను అంటే ఆర్ధిక వ్యవస్థలను నష్టం చేయడమే. పర్యావరణ వ్యవస్థ పునరుద్దరణ అడవుల పెంపకం ద్వారా నే సాద్యం, వాతావరణ మార్పు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తుంది. జీవ వైవిద్యం నీ కాపాడటం లో అడవుల పాత్ర కీలకం. అయితే అడవులను రక్షించే అందుకు ప్రత్యేక మైన వృక్ష జాతులను రక్షించేందుకు అందరూ కృషి చేయాలి. పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలి.

**బీరవెల్లి అవినాష్ జర్నలిస్ట్, ఎంఏ, ఏంసిజె (జర్నలిజం)**









## అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, కొత్త కమిటీ ఎంపిక

**పెబ్బేరు, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):-**

అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు రాజ్ దేశ్ పాండే గురుస్వామి సూచన మేరకు పెబ్బేరు పట్టణంలో బుధవారం అఖిలభారత అయ్యప్ప దీక్ష రాష్ట్ర కొత్త కమిటీని ఎంపిక ఏర్పాటయింది. కమిటీ నాయకులు వడ్డేఈశ్వర్, వనపర్తి జిల్లా అధ్యక్షులుముత్తు కృష్ణ,గురుస్వామి, ప్రచార కార్యదర్శి నరేందర్ శెట్టి, సంస్కృతిక విభాగం కన్వీనర్లు,మేకల.ఎల్లయ్య, మేకల.నాగరాజు, బసాల.వెంకటేశ్వర రెడ్డి, శివ ఆగ్రో, ఎల్ .రాజశేఖర్, జిల్లా వర్కింగ్ కమిటీ, కన్వీనర్,గొడుగు.బాలవర్ధన్ ఆధ్వర్యంలో,అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి పెబ్బేర్ మండల నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నూతన కమిటీతో మరో 250 వారాలు పూర్తి చేసుకొని 500 వారాలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించాలని, (ఎ.బి. ఎ.డి.పి.ఎస్ ) వ్యవస్థాపకులు రాజ్ దేశ్ పాండే గురుస్వామి, రాష్ట్ర నాయకులు వడ్డే ఈశ్వర్,వనపర్తి జిల్లా అధ్యక్షులు ముత్తు కృష్ణ, జిల్లా కమిటీ వాళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీని ఎంపిక చేసి, నూతనంగా ఎన్నికైన ప్రతి సభ్యుడిని సన్మానం చేయడం జరిగింది. అలాగే నిత్యం ఆలయ అభివృద్ధి కోసంకృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి, ప్రచార కార్యదర్శులు, వర్కింగ్ కమిటీ కన్వీనర్లు, గౌరవ సలహాదారులు, సంయుక్త కార్యదర్శులు,అదేవిధంగా సంస్కృతిక విభాగ కన్వీనర్స్, కార్యదర్శులు అన్న ప్రసాద వితరణ కన్వీనర్లు, అందరికీ సన్మానం చేయడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, పెబ్బేరు హిందూ బంధువులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । మార్చి । 21 । 2024



# దీపావళి రోజున ఇంట్లో ఈ 5 మొక్కలను నాటండి..



హిందూ మతంలో దీపావళి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున లక్ష్మీదేవితో పాటు గణేశుడిని పూజించే సంప్రదాయం ఉంది. లక్ష్మీ దేవికి స్వాగతం చెబుతూ దీపావళి పండగను జరుపుకోవడానికి ఇప్పటికే ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అటువంటి పరిస్థితిలో వాస్తు శాస్త్రంలో కొన్ని నియమాలు పేర్కొన్నారు. వీటిని పాటించడం ద్వారా లక్ష్మీ దేవి అనుగ్రహాన్ని పొందవచ్చు. వాస్తు శాస్త్రం ప్రకారం దీపావళికి ముందు లేదా దీపావళి రోజున కొన్ని ప్రత్యేక మొక్కలను ఇంట్లో నాటవచ్చు. వీటిని ఇంట్లో పెట్టుకుంటే మహాలక్ష్మి అనుగ్రహం లభిస్తుంది. దీనితో పాటు సిరి సంపదలు, సానుకూల శక్తి పెరుగుదల ఉంటుంది. దీపావళి రోజున శుభప్రదంగా ఉండాలంటే ఏయే మొక్కలు నాటాలో తెలుసుకుందాం..లక్కీ ప్లాంట్: దీపావళి సందర్భంగా ఇంట్లో లక్కీ ప్లాంట్ ను పెంచుకోవచ్చు. ఇంట్లో ఈ మొక్కను నాటడం వల్ల అదృష్టం వస్తుంది. అంతేకాదు ప్రతి రంగంలో విజయం సొంతం అవుతుంది. చేపట్టిన పనుల్లో ఆటంకాలు ఏర్పడితే తిరిగి ప్రారంభమవుతాయి. ఈ మొక్కను ఆగ్నేయ దిశలో ఉంచడం శుభప్రదంగా పరిగణించబడుతుంది.తులసి మొక్క: కార్తీక మాసంలో తులసి మొక్క అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. దీపావళి రోజున దీనిని నాటితే చాలా రెట్లు ఎక్కువ ఫలాలు వస్తాయి. ఇంట్లో పెట్టుకోవడం వలన పాజిటివ్ ఎనర్జీ వేగంగా పెరుగుతుంది. దీనితో పాటు లక్ష్మీదేవి అనుగ్రహంతో ప్రతి రంగంలో విజయాలు, సంపదలు పెరుగుతాయి.శంఖం పువ్వు: దీపావళి సందర్భంగా ఇంట్లో అపరాజిత లేదా శంఖం పువ్వు మొక్కను నాటవచ్చు. వాస్తు శాస్త్రం ప్రకారం ఈ మొక్కను ఇంట్లో నాటడం ద్వారా లక్ష్మీదేవి చాలా సంతోషంగా ఉంటుంది. సిరి సంపదలు కలుగుతాయి. వాస్తు శాస్త్రం ప్రకారం తూర్పు, ఉత్తరం, ఈశాన్య దిశలో అపరాజిత మొక్కను నాటడం శుభప్రదం. అంతేకాదు ప్రధాన ద్వారానికి కుడి వైపున ఉంచడం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది.జాడే మొక్క: వాస్తు శాస్త్రం ప్రకారం దీపావళి రోజున సంపద, శ్రేయస్సు , ఆనందాన్ని ఇచ్చే ఈ మొక్కను నాటడం చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఇంట్లోనే కాకుండా ఆఫీసులో కూడా జాడే మొక్కను పెంచుకోవడం శుభప్రదం. దీనివల్ల వ్యాపారంలో వృద్ధితోపాటు ఆర్థిక లాభం కూడా ఉంటుంది. మీరు దీన్ని మీ ఇంటిలోని తూర్పు దిశలో ఏర్పాటు చేసుకోవాలి.

# వివాహం జాప్యం ఈ గ్రహణ ప్రభావం కావొచ్చు..

వేద జ్యోతిషశాస్త్రంలో నవ గ్రహాల్లో రాహువు ఒకటి. ఈ రాహు గ్రహం వివాహంతో సహా జీవితంలోని వివిధ అంశాలపై ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా ప్రతి వ్యక్తి జీవితంలో పెళ్లి అనేది ఒక ముఖ్యమైన మలుపు.. ఈ వైవాహిక జీవితం శుభా అశుభాలను రాహువు నిర్ణయిస్తుంది. రాహువు ప్రభావంతో వైవాహిక జీవితానికి అశుభకరమైనదిగా పరిగణించబడుతుంది. జ్యోతిష్య శాస్త్రంలో రాహు ప్రయాణం గురించి అవగాహన కోసం నిపుణులైన జ్యోతిష్కుడి సలహాలను తీసుకోవాలి.రాహువు ప్రభావాన్ని అర్థం చేసుకోవడం: వేద జ్యోతిషశాస్త్రంలో నవగ్రహాలు అని పిలువబడే తొమ్మిది గ్రహాల్లో రాహువు ఒకటి. తరచుగా కోరికలు, భౌతికవాదం, జీవితంలోని అసాధారణ అంశాలతో ముడిపడి ఉంటుంది. వివాహం విషయంలో జాతకంలో రాహువు స్థానం మీ సంబంధాన్ని, వివాహ అవకాశాలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది.అశుభ రాశులు: వివాహం ఆలస్యం: రాహువు చేసే అశుభ కార్యాల్లో ప్రధానమైంది వివాహం ఆలస్యం. రాహువు వివాహానికి సంబంధించిన ఏడవ ఇంటిని ప్రభావితం చేస్తే.. ఆ వ్యక్తులు భాగస్వామిని కనుగొనడంలో అడ్డంకులు, జాప్యాన్ని ఎదుర్కొంటారు.సాంప్రదాయేతర వివాహాలు: రాహువు ప్రభావం కులాంతర లేదా అంతరం మత సంబంధాల వంటి సాంప్రదాయేతర, అన్యదేశ వివాహాలకు దారి తీస్తుంది. కొన్ని సంస్కృతులలో రాహువు అశుభకరమైనదిగా పరిగణిస్తారు.వైవాహిక అసమ్మతి: ఎవరి జాతకంలో రాహువు కొన్ని స్థానాల్లో ఉండటం వల్ల వైవాహిక వైరుధ్యాలు, విభేదాలు, అస్థిరత, సంబంధంలో అపనమ్మకం ఏర్పడవచ్చు.అవిశ్వాసం: కొన్ని సందర్భాల్లో రాహువు శక్తి.. వ్యక్తుల వివాహ బంధంలో అవిశ్వాసం లేదా రహస్య ప్రవర్తనకు గురి చేస్తుంది. భార్యాభర్తల సంబంధాన్ని దెబ్బతీస్తుంది. వివాహంలో అశుభ రాహువు కారణాలు: వివాహంపై రాహువు అశుభ ప్రభావానికి అనేక అంశాలు దోహదం చేస్తాయి. కుజుడు లేదా శని వంటి గ్రహాలతో కలయిక, నిర్దిష్ట గృహాలలో రాహు ప్రయాణం, గత చర్యల నుండి కర్మ ప్రభావాలు, రాహువుతో కూడిన కాల సర్ప దోషం లేదా గ్రహణ దోషం వంటి దోషాలు. శుభప్రదం కోసం చేయాల్సిన పరిహారాలు.. ఎవరి వివాహంలోనైనా రాహువు పాత్ర గురించి లోతైన అవగాహన పొందడానికి.. నిపుణులైన జ్యోతిష్కుడిని సంప్రదించడం మంచిది. రాహువు ఏర్పరచే సవాళ్లను పరిష్కరించడానికి సరైన దిశ నిర్దేశం, పరిష్కారాలను అందించగలరు.




# ఇండియా బుక్ రికార్డుల్లో చోటు..?


సాదరణంగా ప్రతి మనిషి జీవితంలో బాల్యం ఎంతో ముఖ్యమైనది. ఎందుకంటే బాల్యంలో స్నేహితులతో ఆడుకోవడం.. అమ్మానాన్నల దగ్గర గారాబంగా ఉండడం చేస్తూ ఉంటారు చిన్న పిల్లలు. ఇక మనం కూడా బాల్యంలో ఇదే చేసి ఉంటాం. అందుకే బాల్యం అనేది ఎన్నో మధురానుభూతుల సమ్మేళనంగా కూడా మిగిలిపోతూ ఉంటుంది. మన బాల్యంలో చేసిన చిన్న చిన్న తుంటరి పనులు.. స్నేహితులతో చేసిన అల్లరి అని ఇక జీవితాంతం గుర్తుండిపోతూ ఉంటాయి అని చెప్పాలి.అందుకే ప్రతి ఒక్క మనిషికి కూడా బాల్యం అనేది ఎంతో ముఖ్యం. అయితే మీరు మీ బాల్యంలో ఏం చేశారు అంటే స్నేహితులతో ఆడుకోవడం అమ్మ నాన్నలకు చిరాకు వచ్చేలా అల్లరి చేయడం.. ఇలా చాలానే చేసాం అని చెప్తూ ఉంటారు. కానీ నేటి రోజుల్లో పిల్లలను రేపు పెద్దయ్యాక ఏం చేశారు అని అడిగితే మాత్రం.. ఆ రికార్డు బద్దలు కొట్టాం.. ఈ రికార్డు బద్దలు కొట్టాం అని చెబుతూ ఉంటారు. ఎందుకంటే నేటి రోజుల్లో పిల్లలు కాదు. చిచ్చర పిడుగుల్లా ఉన్నారు. అప్పుడప్పుడే బుడిబుడి అడుగులు వేస్తున్న వయసులో కూడా ఏకంగా రికార్డులు కొల్లగొడుతూ ఉండడం గమనార్హం. మొన్నటికి మొన్న ఒక ఆరు నెలల చిన్నారి ఇలా ఒక రికార్డు బద్దలు కొట్టగా ఇప్పుడు రెండేళ్ల చిన్నారి



ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నా పేరు నమోదు చేసుకుంది. హైదరాబాద్ మోతీ నగర్ పార్థ సారథి నగర్ కు చెందిన సినీ కాస్ట్యూమ్ డిజైనర్ శ్రీను, లక్ష్మి నాగ సంతోషి దంపతుల కుమార్తె ధన్విత శ్రీ సాయి. చిన్నారి వయసు రెండేళ్లు. ప్రస్తుతం నర్సరీ చదువుతుంది. అయితే దేశంలోని రాష్ట్రాలు వాటి రాజధానుల పేర్లను ఇట్టే చెబుతుంది. అంతేకాదు 40 శ్లోకాలను కూడా గుక్క తిప్పుకోకుండా అనర్గళంగా చెప్పేస్తుంది. దీంతో ఈ రెండేళ్ల చిన్నారి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకుంది.

# జుట్టు రాలడాన్ని తక్షణమే ఆపేసి సూపర్..?

జుట్టు రాలడాన్ని నిరోధించడానికి కొబ్బరి పాల రెమిడీ చాలా అద్భుతంగా పనిచేస్తుంది. కొబ్బరి పాలతో హెయిర్ మసాజ్ ఇంకా షాంపూ తర్వాత కొబ్బరి పాలను జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు రాలడం ఈజీగా ఆగిపోతుంది.మనం కొబ్బరి పాలను సాధారణంగా ఆహారంలో ఉపయోగిస్తాం. ఈ కొబ్బరి పాలు సహజమైన మాయిశ్చరైజర్. బలహీనమైన జుట్టుకు అవసరమైన పోషణను అందించడానికి కొబ్బరి పాలను ఉపయోగిస్తే చాలా మంచిది.పొడిబారడం, చివర్లు చీలిపోవడం, చుండ్రు సమస్య నుంచి బయటపడేందుకు కూడా కొబ్బరి పాలు చాలా బాగా ఉపయోగపడతాయి. ఇక మన జుట్టుకు కొబ్బరి పాలను ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం.మీ జుట్టు కనుక వేగంగా రాలిపోతుంటే, కొబ్బరి పాలలో కొంచెం కర్పూరాన్ని కలిపి దాన్ని పేస్ట్ లా చేయండి. ఈ కొబ్బరి పాలు, కర్పూరం పేస్ట్ ను హెయిర్ ఆయిల్ లాగా తలకు బాగా పట్టించండి. దాన్ని జుట్టు మూలాలకు అప్లై చేసిన తర్వాత, కాసేపు మసాజ్ చేయండి. 1 నుండి 2 గంటల తర్వాత తేలికపాటి ఇంకా నాణ్యమైన షాంపూతో తలస్నానం చేయండి. మీ జుట్టు బాగా పొడిగా ఉంటే, షాంపూతో తలస్నానం చేసిన తర్వాత కండీషనర్‌కు బదులుగా కొబ్బరి పాలను జుట్టుకు అప్లై చేయండి. ఆ జుట్టు పొడిగా మారినప్పుడు జుట్టు రాలే సమస్య వస్తుంది. మీరు షాంపూతో తలస్నానం చేసిన తర్వాత కొబ్బరి పాలను అప్లై చేయడం వల్ల జుట్టు పొడిబారకుండా %శ్రీ% మెరుపు పుంజుకుంటుంది.ఈ కొబ్బరి పాలను మీ జుట్టుకు కనీసం వారానికి రెండు సార్లు రాయండి. కొబ్బరి పాలను జుట్టుకు పట్టించి తేలికగా కాసేపు మసాజ్ చేయండి. కొబ్బరి పాలను మీ జుట్టుకు పట్టించి 1 గంట సేపు అలాగే ఉంచండి. ఆ తరువాత షాంపూ చేయటం మంచిది.ఇక నెరిసిన జుట్టు సమస్యకు కూడా కొబ్బరి పాలు అప్లై చేయటం వల్ల చాలా మేలు జరుగుతుంది. కొబ్బరి పాలను కొబ్బరి నూనెతో కలిపి జుట్టుకు బాగా పట్టించాలి. ఉదయం పూట తలస్నానం చేసే ముందు కొబ్బరి నూనె, కొబ్బరి పాలు మిక్స్ చేసి మీ జుట్టుకు అప్లై చేసి కాసేపు అలాగే ఉంచి ఆ తర్వాత కడిగేయాలి. ఇలా చేయడం వల్ల జుట్టు నెరవడం ఈజీగా ఆగిపోతుంది.



# మంగు మచ్చలను పోగొట్టడానికి జాజికాయ..!

సాధారణంగా మొటిమలతో వచ్చిన మచ్చలు అయితే వారం పది రోజుల్లోగా క్రమంగా తగ్గుముఖం పడతాయి. కానీ మంగు మచ్చలుగా మాత్రం ఎటువంటి క్రీములు వాడినా,ఎంతటి చికిత్స చేసుకున్న అవి అసలు వదలవు.అంతేకాక అవి ఒకచోట మొదలయ్యి మొత్తం ముఖమంతా వ్యాపించి,మొఖాన్ని అందవిహీనంగా తయారు చేస్తాయి.అటువంటి వారి కోసం జాజికాయతో చేసే చిట్కా చాలా బాగా ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.అటువంటి జాజికాయతో ఎలా ఉపయోగించాలో,మంగు మచ్చలను ఎలా తరిమి కొట్టాలో మనము తెలుసుకుందాం పదండి.. సాధారణంగా మంగు మచ్చలు ముఖంపై సూర్యరశ్మి పడడంతో,అలర్జీ వచ్చి మంగు మచ్చలు వస్తాయి మరియు హార్మోనల్ ఇన్ బాలన్స్ వల్ల కూడా ఇవి రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున ముందు నుంచే సున్నితమైన చర్మం కలవారు సూర్యరశ్మిలోకి అంటే ఎండలోకి వెళ్లేటప్పుడు సన్ స్క్రీన్ రాసుకోవడం,స్కార్ఫ్ కట్టుకోవడం లేదా గొడుగు క్యారీ చేయడం వంటివి చేయడం ఉత్తమం.మరియు హార్మోనల్ ఇన్ బ్యాలెన్స్ తో మంగు మచ్చలు వచ్చేటట్టు అయితే హార్మోనల్ ని సెట్ చేసుకోవడం కూడా మన బాధ్యతే. ఈ చిట్కా కోసం ముందుగా మంగు మచ్చలను పోగొట్టుకోవాలంటే ముఖంపై ఎటువంటి బ్యాక్టీరియా లేకుండా రోజుకు రెండు నుంచి మూడుసార్లు మొహం బాగా కడుక్కోవాలి.ఆ తరువాత ఒక జాజికాయ తీసుకొని,అరుగురాయిపై తేనె వేసి జాజికాయను అరగదీయాలి.ఇలా అరగదీస్తున్నప్పుడే దానికి తోడుగా ఒక్కొక్క చుక్క రోజ్ వాటర్ వేస్తూ అరగదీసి,మంగు మచ్చలపై రాయాలి. ఇలా దానిని అరగంటసేపు ఆరనిచ్చిన తర్వాత గోరు వెచ్చని నీటితో మెల్లగా రుద్దుతూ శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.మరియు ఆయిల్ ఫ్రీగా ఉన్న మాయిశ్చరైజర్ కానీ,సన్ స్క్రీన్ కానీ రాయడం చాలా ఉత్తమం.ఇలా మీరు కూడా ఇటువంటి సమస్యతో బాధపడుతూ ఉంటే వెంటనే జాజికాయను తెచ్చి ఇలా చేసి చూడండి.మరియు వీటితో పాటు చర్మం డిహైడెడ్ గురికాకుండా తగినంత నీరు తీసుకోవడం,నీటి శాతం అధికంగా ఉన్న ఫ్రూట్స్ మరియు కూరగాయలు తినడం కూడా చాలా ముఖ్యం.



# పెదవులపై నలుపుదనాన్ని కొనితెచ్చే అలవాట్లు ఇవే..!

సాధారణంగా కొంతమందికి పెదవులు పుట్టుకతోనే నలుపుగా ఉంటాయి.కానీ కొంతమందికి మాత్రం ఉన్నప్పుడు భలే లేతగా,గులాబీ రంగులో ఉంటాయి. కానీ క్రమంగా వారు పెదవులను వారి అలవాట్లతోనే నలుపుకి మార్చుకుంటూ ఉంటారు.తరువాత ఆ నలుగుతనం పోగొట్టుకోలేక ఎన్నో రకాల బ్యూటీ ప్రొడక్ట్స్ వాడిన ఫలితం లేక తెగ ఇబ్బంది పడుతూ ఉంటారు.అసలు లేత గులాబీ రంగులో ఉన్న పెదాలను నలుపు రంగులోకి మార్చే అలవాట్లు ఏంటో మనము తెలుసుకుందామా..అధిక మెలనిన్ ఉత్పత్తి..సాధారణంగా మన శరీర రంగు మెల్లనిన్ ఉత్పత్తిపైనే ఆధారపడి ఉంటుంది.అలాంటి మెలనిన్ ఉత్పత్తిని పెంచే ఆహారపు అలవాట్లు కూడా పెదవులు నల్లగా అవ్వడానికి కారణమని చర్మ నిపుణులు చెబుతున్నారు.కావున విటమిన్ సి అధికంగా కల ఆహారాలు తినడంతో పెదవులను ఎర్రగా మార్చుకోవచ్చు. అధిక టీ,కాఫీలను త్రాగటం.. రోజూ అధికంగా టీలు,కాఫీలు తాగే వారి పెదవులు కూడా చాలా నల్లగా మారుతాయి.ఇందులో ఉన్న అధిక కెఫెన్ పెదవులను నల్లగా మార్చేందుకు దోహదపడతాయి. కావున వీలైనంతవరకు కాఫీ,టీలకు దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలి. ధూమపానం.. ధూమపానం, మధ్యపానం వంటి చెడు అలవాట్లు గల వారికి కూడా పెదవులు నల్లగా మారుతూ ఉంటాయి.అందులోబీడీ, సిగరెట్లు ఉన్న పొగాకు వల్ల నల్లగా వీలైనంత త్వరగా వీటి నుంచి బయటపడడం చాలా ఉత్తమం. అందంగా ఉండాలని అదే పనిగా రకరకాల కెమికల్ ప్రొడక్ట్స్ వాడుతూ పదే పదే వాటిని తాకుతూ ఉండటం వల్ల,వారి పెదవులు మరింత అందంగా మారకపోగా, పెదవులు నల్లగా మారే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కావున అధిక కేరింగ్ కూడా చాలా సమస్యలను తెచ్చిపెడుతుంది.లోపల ఉన్న వ్యాధులు.. మన శరీరంలో ఉన్న కొన్ని రకాల వ్యాధులను పెదవులు రిఫ్లెక్ట్ చేస్తాయని చర్మ నిపుణులు చెబుతున్నారు. శరీరంలో అడ్రినల్ గ్రంధి సమస్యలు,మెలస్మ సమస్యలు,విటమిన్ లోపాల వల్ల కూడా పెదవులు నల్లగా కనిపిస్తూ ఉంటాయి.వీటిని సరి చేసుకోవడం వల్ల పెదవులు తిరిగి వాటి రూపాన్ని మరియు రంగును పొందుతాయి.కావున సమస్యలు ఏమైనా ఉన్నాయేమో అని చెక్ చేయించుకోవడం చాలా ఉత్తమం.మీరు కూడా ఈ సమస్యతో బాధపడుతూ ఉంటే పైన చెప్పిన జాగ్రత్తలు తప్పక పాటించండి.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# రోగనిరోధకశక్తిని పెంచే బూస్టర్.!

చలికాలంలో మొదలయిందంటే చాలు ఎన్నో రకాల రోగాలు గడప దగ్గర కాచుకొని ఉంటాయానడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.మరీ ముఖ్యంగా బ్యాక్టీరియల్ మరియు ఫంగల్ ఇన్ఫెక్షన్ లు ఎక్కువగా ఉంటాయి.వాటి నుండి మన శరీరాన్ని పోలీసుల్లా రక్షించే రోగనిరోధక శక్తి వ్యవస్థ బలంగా ఉండటం చాలా ముఖ్యం.అటువంటి రోగనిరోధక శక్తికి బూస్టర్ లాగా పని చేసే కొన్ని రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన హల్వా చాలా బాగా ఉపయోగపడుతుందని ఆహార నిపుణులు చెబుతున్నారు.అంతే కాక చలికాలంలో జీర్ణ శక్తి కూడా మందంగిస్తుంది.ఈ హాల్వా తినడంతో జీర్ణ వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది.అటువంటి హల్వాకు కావాల్సిన పదార్థాలేంటో,అది ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం పదండీ.. ఈ హల్వాకు కావాల్సిన పదార్థాలు చాలా తక్కువ.కానీ ఫలితం మాత్రం చాలా గొప్పగా ఉంటుంది.వీటిలో ముఖ్యంగా అల్లం 100గ్రామ్స్,బెల్లం అరకేజి,ఇలాచి 5 తీసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక మందం పాటి బాండీ తీసుకుని,స్టవ్ మీద పెట్టి బెల్లం, గ్లాస్ నీళ్ళు వేసి బాగా పాకం వచ్చేలా చేసుకోవాలి.కొంచెం తీగ పాకం వస్తున్నప్పుడే 100 గ్రామ్స్ అల్లంని తురిమి,అందులో వేసి బాగా ఉడికించాలి.ఇది బాగా దగ్గర పడుతూన్నపుడే ఇలాచి పొడర్ని వేసి పక్కన పెట్టుకోవాలి.ఇది బాగా చల్లారిన తర్వాత ఒక గాజు గ్లాసులు నిల్వ ఉంచుకుంటే ఎన్ని రోజులైనా నిల్వ ఉంటుంది. ఈ హల్వా ముక్కలను రోజు ఉదయాన్నే తీసుకోవాలి. వీటిని తీసుకునేటప్పుడు కొంచెం తులసి నీళ్ల వేసి తీసుకోవడం చాలా ఉత్తమం.దీనివల్ల కూడా రోగనిరోధక శక్తి బలపడుతుంది.బెల్లం మధుమేహానికి గురిచేస్తుంది అనుకునేవారు బెల్లం ప్లేస్ లో పటిక బెల్లం కానీ,తాటి బెల్లం వాడడం ఉత్తమం.

చలికాలంలో ఎక్కువగా పిల్లలే అధిక రోగాలకు గురవుతుంటారు.వారికి కూడా ఈ హల్వా ముక్కలను రోజుకు ఒకటి ఇవ్వడం చాలా ముఖ్యం.ఇది ఘాటుతో తినలేక పోతూ ఉంటే వాటిపై తేనె వేసి ఇవ్వడంతో వారు ఇష్టంగా తింటారు.అంతేకాక రోగనిరోధకశక్తిని మరింత బలపరుచుకోవాలి అంటే విటమిన్ సి అధికంగా ఉన్న ఆహారాలను తీసుకోవడం కూడా చాలా ఉత్తమం.




# జున్నుతో లెక్కలేనన్ని ప్రయోజనాలు?

మనకు పాల నుంచి తయారయ్యే రుచికరమైన పదార్థాల్లో జున్ను కూడా ఒకటి. జున్ను రుచి గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. దీనిని అందరూ చాలా ఇష్టంగా తింటారు.ఆవు లేదా గేదె దూడలను జన్మించినప్పుడు వచ్చే పాలతో ఈ జున్నును తయారు చేస్తారు. బెల్లం లేదా పంచదార, యాలకుల పొడి ఇంకా మిరియాల పొడి వేసి ఈ జున్నును తయారు చేస్తూ ఉంటారు. జున్నును తీసుకోవడం వల్ల మనం రుచితో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు. జున్నులో కూడా దాదాపు పాలల్లో ఉండే పోషకాలు అన్ని ఉంటాయి. జున్నును తీసుకోవడం వల్ల మన శరీరానికి కావల్సినంత క్యాల్షియం ఇంకా విటమిన్ డి లభిస్తుంది. అందువల్ల ఎముకలు, దంతాలు ధృడంగా, ఆరోగ్యంగా మారతాయి. ఇంకా కీళ్ల నొప్పులు కూడా తగ్గుతాయి. జున్నును తీసుకోవడం వల్ల జీర్ణశక్తి బాగా మెరుగుపడుతుంది. అలాగే మలబద్దకం సమస్య కూడా ఈజీగా తగ్గుతుంది.జున్నులో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. జున్నును తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం బాగా మెరుగుపడుతుంది. మన శరీరం బలంగా తయారవుతుంది. ఇంకా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.అలాగే ఇన్ఫెక్షన్స్ మన దరి చేరకుండా ఉంటాయి. మన శరీరానికి తక్షణ శక్తిని అందించడంలో జున్ను బాగా సహాయపడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల మనం రోజంతా చాలా ఉత్సాహంగా పని చేసుకోవచ్చు. అలాగే నీరసం, బలహీనత వంటివి మన దరి చేరకుండా ఉంటాయి. జున్నును తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగా మెరుగుపడుతుంది. అలాగే వృద్దాప్య ఛాయలు మన దరి చేరకుండా ఉంటాయి.ఇంకా మన చర్మం పొడిబారకుండా అందంగా ఉంటుంది. ఈ విధంగా జున్ను మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మధ్యకాలంలో షాపుల్లో కూడా జున్ను పొడి లభిస్తుంది.



కల్తీ చేసిన జున్ను పొడిని మార్కెట్ లో అమ్ముతున్నారు. అయితే ఇలా కల్తీ జున్ను పొడితో జున్ను తయారు చేసి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలగకపోగా మనం అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నడవడం కంటే పరిగెత్తటం మంచిదా?




నేటి కాలంలో చాలా మంది బరువుసమస్యతో బాధపడుతున్నా రు. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అధిక కొలెస్ట్రాల్ తో ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో బరువు తగ్గడానికి కొన్ని ప్రత్యేక మెడిసిన్స్, ఆయుర్వేద మందులు అందుబాటులోకి వస్తున్నాయి. కానీ ఇవి సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయి. దీంతో అవసరమైన మెడిసిన్స్ కొన్ని తీసుకుంటూ పర్సనల్ గా కొన్ని రకాల వ్యాయామం చేయడం ద్వారా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు అని కొందరు పరిశోధకులు తేల్చారు. ప్రతిరోజు ఇలా చేయడం వల్ల త్వరగా బరువు తగ్గుతారని అమెరికాకు చెందిన పరిశోధన సంస్థ నిర్వహించిన అధ్యయనం వెల్లడిస్తోంది.మహిళల్లో బరువు అధికంగా పెరగడం వల్ల అనేక దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అమెరికా పరిశోధన సంస్థ తెలిపిన ప్రకారం బరువు అధికంగా ఉన్న వారిలో గర్భాశయం, రొమ్ము, పేగు క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అలాగే గుండె సమస్యలు కూడా త్వరగా సంక్రమించే ప్రమాదం ఉంది. ఇటువంటి ప్రమాదాల నుంచి తప్పించుకునేందుకు మెడిసిన్స్ మాత్రమే కాకుండా ప్రతిరోజూ ఇలాంటి వ్యాయామం చేయాలని అంటున్నారు.సాధారణంగా బరువు తగ్గడానికి ప్రతి ఒక్కరూ వాకింగ్ చేస్తున్నారు. అయితే వాకింగ్ చేయడం వల్ల శారీరక శ్రమ తక్కువగానే ఉంటుంది. దీంతో అధిక కేలరీలు కరుగవు. ఇదే సమయంలో నడవడం కంటే పరుగెత్తడం వల్ల ఎక్కువ కేలరీలు తగ్గించేంచుకునే అవకాశం ఉంటుంది. నడవడం కంటే పరుగెత్తిన వారిలో గుండె, ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలోని కాల్షియం స్థాయిలు తగ్గి ఎముకలు గట్టిపడతాయి. ఎముకల జాయింట్లను కూడా సంరక్షిస్తుంది. నడిచే వారిలో కంటే పరుగెత్తిన వారిలో చర్మ సమస్యలు కూడా దరిచేరవు. వీరిలో పోషకాలు సమద్ధిగా సరఫరా అవుతాయి. వ్యర్థాలు త్వరగా బయటకు పోతాయి. రన్నింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలు కదులుతాయి. దీంతో రక్త ప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చాలా మందిలో ఆస్టియోపోరోసిస్ ముప్పు కనిపిస్తుంది. కానీ పరుగెత్తిన వారిలో ఈ సమస్య పరిష్కారం అవుతుంది. అందువల్ల నడవడం కంటే పరుగెత్తిన వారిలో దీర్ఘకాలిక సమస్యలు కూడా ఉండవని అమెరికా పరిశోధకులు తేల్చారు.

# కొవ్వును కరిగించే ద్రాక్ష రసం..



పొట్ట చుట్టూ కొవ్వు భారీగా పేరుకుపోయిందా..? మీ శరీర ఆకృతిని మీరే అద్దంలో చూసుకోలేకపోతున్నారా..? బెల్లీ ఫ్యాట్ ను కరిగించుకునేందుకు ముప్ప తిప్పలు పడుతున్నారా..? డోంట్ వర్రీ మీకు ద్రాక్ష రసం అద్భుతంగా సహాయపడుతుంది. శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించే సామర్థ్యం ద్రాక్ష రసానికి ఉంది. రోజుకు ఒక గ్లాస్ ద్రాక్ష రసం తాగితే బెల్లీ ఫ్యాట్ మాయం అవ్వడమే కాదు మరెన్నో ఆరోగ్య లాభాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి ఇంతకీ ఆ లాభాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ద్రాక్ష రసాన్ని ఎలాంటి చక్కర వేయకుండా ఇంట్లోనే తయారు చేసుకోండి. ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో ద్రాక్ష రసాన్ని తీసుకోవాలి.రోజుకు ఒక గ్లాస్ ద్రాక్ష రసాన్ని తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ద్రాక్ష రసం శరీరంలో వేడిని పుట్టించి.. కొవ్వును వేగంగా కరిగిస్తుంది. కొద్దిరోజుల్లోనే మీ బాన పొట్టను ఫ్లాట్ గా మారుస్తుంది. అలాగే ద్రాక్ష రసంలో ఎన్నో రకాల మినరల్స్, విటమిన్స్ ఉంటాయి.ప్రస్తుత ఈ చలికాలంలో కచ్చితంగా ద్రాక్ష రసాన్ని తీసుకోవాలి. ద్రాక్ష రసంలో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ మన ఇమ్యూనిటీ పవర్ ను ఇంప్రూవ్ చేస్తాయి. సీజనల్ వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాగే ద్రాక్ష రసం తాగడం వల్ల చలిని తట్టుకునే సామర్థ్యం లభిస్తుంది. చర్మం కూడా హెల్తీగా, హైడ్రేటెడ్ గా ఉంటుంది. అంతేకాదు రోజుకు ఒక గ్లాస్ ద్రాక్ష రసం తాగితే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. జీర్ణ క్రియ వేగవంతంగా పనిచేస్తుంది. తలనొప్పి, నీరసం, అలసట వంటివి ఉన్నప్పుడు ఒక గ్లాస్ ద్రాక్ష రసం తాగితే వెంటనే రిలీఫ్ అవుతారు. ఫుల్ ఎనర్జిటిక్ గా మారతారు. ఇక ద్రాక్ష రసంలో ఉండే కాల్షియం విటమిన్ కె ఎముకలను సైతం దృఢంగా మారుస్తాయి.

# ఇవి తిన్నారంటే గుండె జబ్బులు రావు?



జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, కొవ్వు ఉండే పదార్థాలను తీసుకోవడం ఇంకా వ్యాయామం చేయకపోవడం వంటి కారణాల వల్ల చాలా మంది గుండె సంబంధిత సమస్యల బారిన పడుతున్నారు. అసలు వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ సమస్యల బారిన పడుతున్నారు. కొందరు గుండె సమస్యల కారణంగా తమ ప్రాణాలను కూడా కోల్పోతున్నారు. అయితే శరీర ఆరోగ్యం చక్కగా ఉండాలన్నా ఇంకా గుండె సమస్యలు మన దరి చేరకుండా ఉండాలన్నా మనం మన ఆహారపు అలవాట్లల్లో ఖచ్చితంగా చాలా మార్పులు చేసుకోవాలి. ఇక గుండె సమస్యలు రాకుండా ఉండాలంటే ముఖ్యంగా జంక్ ఫుడ్ కు, తీపి పదార్థాలకు, నూనెలో వేయించిన పదార్థాలకు చాలా దూరంగా ఉండాలి.కొవ్వు కలిగిన పదార్థాలకు బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే చాలా మంది ప్రోటీన్ అనేది మాంసాహారంలో ఎక్కువగా ఉంటుందని భావిస్తారు. కానీ మాంసాహారాన్ని తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. తరుచూ మాంసాహారాన్ని తినడం వల్ల గుండె సమస్యలు అధికమవ్వడంతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి మాంసాహారానికి బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఇతర ఆహారాలను తీసుకోవాలి. పల్లీలు, రాజ్మా ఇంకా సోయాచిక్కుళ్లు వంటి ఆహారాల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారాలను తినడం వల్ల శరీరానికి కావల్సిన ప్రోటీన్ లభించడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా చాలా బాగా మెరుగుపడుతుంది.ఇంకా శరీరంలో కొవ్వు నిల్వలు తగ్గుతాయి. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. ఇంకా అలాగే శరీరంలో ఎక్కువగా ఉండే కొలెస్ట్రాల్ ను తగ్గించుకోవడానికి చాలా మంది కూడా అన్నాన్ని తీసుకోవడం మానేస్తున్నారు. అయితే అన్నానికి బదులుగా అంతే శక్తిని ఇచ్చే ఇతర ఆహారాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ విధంగా అన్నానికి బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి మంచి శక్తి లభిస్తుంది. ఇంకా కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు కూడా దరి చేరకుండా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# కొత్తిమీర జ్యూస్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే?

కొత్తిమీర వాడకం వల్ల మనం చేసే వంటలు చూడడానికి అందంగా ఉండడంతో పాటు మంచి వాసన వస్తూ చాలా రుచిగా ఉంటాయి.కొత్తిమీరతో కొత్తిమీర చట్నీ ఇంకా కొత్తిమీర రైస్ వంటి వాటిని కూడా తయారు చేస్తూ ఉంటాము.ఇక వంటల్లో కొత్తిమీరను వాడడం వల్ల రుచితో పాటు మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు. దీనిలో మన శరీరానికి అవసరమయ్యే చాలా పోషకాలు ఉంటాయి. అయితే కొత్తిమీరని వంటల్లో వాడడానికి బదులుగా దీనిని జ్యూస్ గా చేసి తీసుకోవడం వల్ల మనం చాలా ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఇక కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది.అలాగే వైరస్, బ్యాక్టీరియాల వల్ల కలిగే ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాము. ఇంకా వాతావరణ మార్పుల కారణంగా చాలా మంది తరుచూ ఇన్ఫెక్షన్ ల బారిన పడుతూ ఉంటారు. అలాంటి వారు కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ జ్యూస్ ను తాగడం వల్ల గాయాలు ఇంకా దెబ్బలు త్వరగా మానుతాయి. అలాగే రక్తహీనత సమస్య తగ్గుతుంది. కంటి చూపు బాగా మెరుగుపడుతుంది. కీళ్ల నొప్పులు ఈజీగా తగ్గుతాయి. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో బాగా సహాయపడుతుంది. కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల దంతాలు ఇంకా చిగుళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎముకలు చాలా ధృడంగా తయారవుతాయి. ఇంకా అంతేకాకుండా కొత్తిమీర జ్యూస్ ను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.ఇంకా శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. షుగర్ వ్యాధితో బాధపడే వారు ఈ జ్యూస్ ను తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఈజీగా అదుపులో ఉంటాయి. ఇంకా అలాగే కొత్తిమీరతో జ్యూస్ చేసి తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తపోటు కూడా ఈజీగా అదుపులో ఉంటుంది. ఈ విధంగా కొత్తిమీర జ్యూస్ మన ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

గురువారం । మార్చి । 21 । 2024



# టిడిపిలో చిచ్చురేపుతున్న పొత్తులు

- పలుచోట్ల టిక్కెట దక్కని వారి తిరుగుబాటు
- ఒంటరి పోటీకి సైతం సై అంటున్న పలువురు
- నేతలను బుజ్జగిస్తున్నా కొలిక్కిరాని పంచాయితీ

అమరావతి,మార్చి20(ఆర్ఎన్ఎ):

ఎపిలో పొత్తులు టిడిపిలో చిచ్చు రేపుతున్నాయి. తమ సీట్లను కోల్పోయిన ప్రాంతాల్లోని నేతలంతా అధిష్టానంపై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. టిడిపి,జనసేన, బిజెపిల పొత్తు కారణంగా పలుచోట్ల టిడిపి సీట్లు కోల్పోయింది. దీంతో ఆయా నియోజకవర్గాల్లో టిడిపి నేతలు తిరుగుబాటుకు సైతం వెనకాడడం లేదు. పొత్తుల్లో భాగంగా టీడీపీ144 సీట్లలో జనసేన 21 సీట్లలో బీజేపీ 10 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అప్పటి వరకు అక్కడ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న నేతలకు సీటుపోటు తప్పలేదు. మరికొందరికి ప్రజాబలం లేనట్లు సర్వేల్లో వచ్చిందని పార్టీ అధినాయకత్వం వేరే నేతకు సీటు ఇచ్చింది. సీటు తమకే వస్తుందని ఆశలు పెట్టుకున్న వారు ఇప్పుడు ఉగ్రరూపం చూపిస్తు న్నారు. మొన్నటి వరకు ఈ పరిస్థితి వైసీపీలో కనిపించేది... అక్కడ కాకా చల్లారింది. కేసులు ఎదురొడ్డి అధికా పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కష్టపడి పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తే పోటీకి అన్ని సర్దుకున్న టైంలో వేరే వ్యక్తి వచ్చి టికెట్ కొట్టేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు నేతలు. ఇది నమ్మద్రోహమని ఆరోపిస్తున్నారు. సైలెంట్‌గా ఉండిపోతే వీక్ అయిపోతామని గ్రహించి ఆందోళనకు పూనుకుంటున్నారు. ఇలా అసంతృప్తితో రగిలిపోతున్న నియోజకవర్గాల్లో మొదటిది పిఠాపురం నియోజకవర్గం. ఇక్కడ పొత్తుల్లో భాగంగా ఇక్కడ నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్నారు. ఇప్పటి వరకు సీటు తనకే వస్తుందని టీడీపీ నేత ఎస్‌వీఎస్ఎన్ వర్మ పనిచేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉంటూ పార్టీని బలోపేతం చేశారు. మారిన రాజకీయ సమీకరణాలతో ఆ స్థానం పవన్ పోటీ చేస్తున్నారు. పిఠాపురంలో పవన్ పోటీ చేస్తారని మొదటి నుంచి ప్రచారం నడుస్తోంది. మొదట్లో పవన్ పోటీ చేస్తే తాను దగ్గరుండి గెలిపిస్తానంటూ చెప్పుకొచ్చిన వర్మ చివర్లో ప్లేట్ ఫిరాయించారు. తనకే సీటు ఇవ్వాలని తనకి కాకుండా ఎవరు పోటీ చేసినా ఊరుకునేది లేదన్నారు. ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేస్తానంటూ ప్రకటించారు. ప్రతినబూనారు. ఈ మధ్య లోకల్ ప్లేవర్‌ని కూడా తీసుకొచ్చారు వర్మ. లోకల్‌గా ఉన్న వ్యక్తే ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తారని స్థానికుడికే టికెట్ ఇవ్వాలంటూ తన అనుచరులతో ప్లెక్సీలు పెట్టించాడు. ఎన్ని రకాలుగా ఒత్తిళ్లు పెంచినా పిఠాపురం టికెట్ జనసేనకు ఇచ్చేశారు చంద్రబాబు. దీంతో వర్మ, ఆయన అనుచరుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. టీడీపీ ప్లెక్సీలు తగుల బెట్టారు. భవిష్యత్ కార్యచరణపై వర్మ తన అనుచరులతో సమావేశం కానున్నారు. స్వతంత్రంగా పోటీ చేయడమా లేకుంటే వేరే ఆలోచన చేయడమా అనేది తేల్చనున్నారు. 2014లో కూడా ఆయనకు టీడీపీ టికెట్ ఇవ్వలేదు. అప్పుడు కూడా పీవీ విశ్వం అనే నేతలు టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేసిన వర్మ 47వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. తర్వాత టీడీపీలో చేరిపోయారు. 2019లో వర్మ టీడీప టికెట్‌పై పోటీ చేసి ఓడిపోయారు. అక్కడ జనసేన తరపున పోటీ చేసిన శేషుకుమారి ఓట్లు చీల్చడంతో వర్మకు ఓటమి తప్పలేదు. మరో టీడీపీ లీడర్ జవహర్ కూడా ఆగ్రహం మీద ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు టికెట్‌పై జవహర్ ఆశలు పెట్టుకున్నారు. అయితే సర్వేలో ఆయనకు వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారన్న కారణంతో అక్కడ టికెట్‌ను ముప్పిడి వెంకటేశ్వరరావుకు కేటాయించారు. దీంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తాను కృషి చేశానని తనకే టికెట్ కేటాయించాలని పట్టుబడుతున్నారు. తనకు టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటానంటూ చెబుతున్నారు.



అలాగే పెనమలూరు టికెట్ రగడ టీడీపీకి తలనొప్పిగా మారింది. ఇక్కడ టీడీపీ చేసిన సర్వేల్లో మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తోపాటు దేవినేని ఉమామహేశ్వరరావు పేరు ప్రస్తావనకు వచ్చింది. దీంతో బోడే ప్రసాద్ వర్గీయులు స్థానికత కార్డును బయటకు తీశారు. పెనమలూరులో స్థానికేతరులు వద్దంటూ నినాదాలు చేస్తున్నారు. బోడే ప్రసాద్ కూడా ఈ నిర్ణయంపై ఫైర్ అవుతున్నారు. తాను ఐదేళ్లుగా ప్రజల్లో తిరుగుతూ పార్టీ బలోపేతానికి కష్టపడ్డానని చెబుతున్నారు. నిత్యం ప్రజల్లోనే ఉన్నానని చెప్పుకొచ్చారు. అలాంటి తనకు టికెట్ ఇవ్వకుండా వేరే ఆలోచన చేయొద్దని అధినాయకత్వానికి హెచ్చరించారు. ఇప్పటికీ చంద్రబాబుపై తనకు నమ్మకం ఉందని తనకే టికెట్ ఇస్తారని ధీమా వ్యక్తం చేస్తూనే హెచ్చరిక కూడా చేశారు. అయితే టిక్కెట్ దక్కని వారికి ప్రభుత్వం ఉర్పడ్డాక అవకాశాలు ఉంటాయని చంద్రబాబు సర్దిచెప్పే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయినా నేతలు ఎవరు కూడా రాజీపడడం లేదు. అలాగే పెందుర్తిలో కూడా మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి తిరుగుబాటు ప్రకటించారు. ఇవన్నీ ఎలా సర్దుకుంటాయన్నది చూడాలి.

# సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు బ్రెయిన్ సర్జరీ

- ఢిల్లీ అపోలో ఆస్పత్రిలో విజయవంతంగా చికిత్స
- కోలుకుంటున్నారని వెల్లడించిన వైద్యులు

న్యూఢిల్లీ,మార్చి20(ఆర్ఎన్ఎ):

ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఆధ్యాత్మిక నాయకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు న్యూఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో అత్యవసర బ్రెయిన్ సర్జరీ జరిగింది. గత నాలుగు వారాల నుంచి తీవ్ర తలనొప్పితో బాధపడుతున్న ఆయన్ను పరిశీలించగా.. మెదడులో భారీ రక్తస్రావంతో పాటు వాపు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఈ శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఈనెల 17వ తేదీన బ్రెయిన్ సర్జరీ చేశామని, ఈ ఆపరేషన్ విజయవంతం అయ్యిందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం సద్గురు ఆసుపత్రిలో పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటున్నారని స్పష్టం చేశారు. అపోలో ఆసుపత్రిలోని సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ వినిత్ సూరి ఈ సర్జరీకి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. తీవ్ర తలనొప్పితో ఆయన ఆసుపత్రికి వచ్చినప్పుడు తాము స్కాన్ నిర్వహించామని.. రిపోర్ట్‌లో సద్గురు మెదడులో రక్తస్రావంతో పాటు వాపు ఉన్నట్లు తేలిందని చెప్పారు. తన రోజువారి కార్యకలాపాల్లో తలనొప్పి సమస్యను సద్గురు పెద్దగా పట్టించుకోలేదని.. అయితే మార్చి 15న నొప్పి మరింత తీవ్రమవ్వడంతో తనని సంప్రదించారని అన్నారు. అప్పుడే ఏదో చెడు జరుగుతోందన్న విషయాన్ని తాను గ్రహించానన్నారు. మార్చి 17న సద్గురు నాడీ సంబంధిత స్థితి వేగంగా క్షీణించిందని, దాంతో ఆయనకు వాంతులు అయ్యాయని చెప్పారు. అప్పుడు ఆయన ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా.. స్కాన్ చేశామన్నారు. ఆ రిపోర్ట్ ఆధారంగా సద్గురు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారన్న విషయం తేలిందని.. దీంతో కొన్ని గంటల్లోనే ఆయనకు మెదడు శస్త్రచికిత్స చేశామని డాక్టర్ వినిత్ సూరి వెల్లడించారు. ఆ సర్జరీని వినిత్ సూరి, ప్రణవ్ కుమార్, సుధీర్ త్యాగి, ఎస్ ఛటర్జీ నేతృత్వంలోని వైద్యుల బృందంలో నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగా ఉన్నారని.. మెదడు, శరీరం, వైటల్ పారామీటర్స్ సాధారణ స్థితికి చేరుకున్నాయని చెప్పారు. తాము ఊహించిన దానికంటే వేగంగా ఆయన ఆరోగ్యం మెరుగుపడుతోందని చెప్పారు. మరోవైపు.. అపోలో ఆసుపత్రిలోని న్యూరో సర్జర్లు తన పుర్రెను కోసి ఏదో శోధించేందుకు ప్రయత్నించారని, కానీ వాళ్లు ఏమీ కనుగొనలేకపోయారంటూ సర్జరీ అనంతరం సద్గురు ఛలోక్తులు పేల్చారు.

# తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

- ఎప్రిల్ 19న జరిగే ఎన్నికలకు నామినేషన్లు షురూ
- 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలు
- మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు

న్యూఢిల్లీ,మార్చి20(ఆర్ఎన్ఎ):

ఏప్రిల్ 19న పోలింగ్ జరగనున్న లోక్‌సభ తొలి విడత ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ జారీతో బుధవారం నుంచే నామినేషన్ల పక్రియ ప్రారంభం అయ్యింది. బీహార్ మినహా తొలి విడత లోక్‌సభ ఎన్నికలు జరిగే మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నామినేషన్ దాఖలుకు ఈ నెల 27 వరకు అవకాశం ఇచ్చారు. బీహార్‌లో మాత్రం మార్చి 28 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం కల్పించారు. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 28న నామినేషన్ల స్క్రూటినీ నిర్వహించనున్నారు. బీహార్‌లో మార్చి 30న నామినేషన్ల స్క్రూటినీ జరగనుంది. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 30 నామినేషన్ల ఉపసంహరణకు తుదిగడువు. బీహార్‌లో నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 2 వరకు అవకాశం ఇచ్చారు. జూన్ 6తో సాధారణ ఎన్నికల పక్రియ సంపూర్ణంగా ముగియనుంది. తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అందులో తమిళనాడులోని మొత్తం 39 స్థానాలు, రాజస్థాన్‌లోని 12 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లోని 8 స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని 6 స్థానాలు, ఉత్తరాఖండ్, అసోం, మహారాష్ట్ర ల్లోని ఐదేసి స్థానాలు, బీహార్‌లోని నాలుగు స్థానాలు, పశ్చిమబెంగాల్‌లోని మూడు స్థానాలు, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయల్లోని రెండేసి స్థానాలు, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, జమ్ముకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లోని ఒక్కో స్థానం ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్, జూన్ 1న తుది విడత పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# మరో రెండురోజులు చల్లటి వాతావరణం

**చిరుజల్లులతో చల్లబడ్డ తెలుగు రాష్ట్రాలు**

హైదరాబాద్,మార్చి20(ఆర్ఎన్ఎ):

మండుతున్న ఎండలకు జనం అల్లాడుతున్న తరుణంలో చల్లగాలులు, చిరుజల్లులు తెలుగు రాష్ట్రాల ప్రజలను పులకరించేలా చేశాయి. ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పులకు ప్రజలు ఎండ నుంచి ఉపశమనం పొందారు. మూడురోజులుగా వాతావరణం మొత్తం చల్లబడగా...మరోరెండురోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ తెలిపింది. జార్ఖండ్ నుంచి కోస్తా ఒడిస్సా మీదుగా కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో బుధ, గురువారాల్లో ఉత్తర కోస్తాంధ్రలో కొన్నిచోట్ల, దక్షిణ కోస్తాంధ్రలో ఒకట్రెండు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అల్లూరి జిల్లా, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు సైతం కురవనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని..ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కులీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల క్రింద , బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని..సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించింది. జార్ఖండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు ఉన్న ద్రోణి బలహీన పడింది. కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో వాతావరణం చల్లబడి వర్షాలు కురుస్తుంటే...రాయలసీమలో మాత్రం ఎండ దంచికొడుతోంది. మరో రెండురోజులపాటు వేడి, ఉక్కపోత ఎక్కువ అవుతుందని వాతావరణశాఖ తెలిపింది. ల్గ÷దరాబాద్ నగరంలో పలుచోట్ల సోమవారం సాయంత్రం వర్షం కురిసింది. మియాపూర్, చందానగర్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. మార్చికి ముందే ఎండలు ఠారెత్తించగా... ఇప్పుడు ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో నగరవాసులు ఉపశమనం పొందారు. రాగల మూడురోజుల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

# రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మోడీ అభినందనలు

- అధ్యక్ష ఎన్నికల్లో మరోమారు విజయంతో ఫోన్‌కాల్
- ఇరుదేశాల మధ్య సత్సంబంధాల కొనసాగింపునకు అంగీకారం
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి కూడా మోడీ ఫోన్
- యుద్ధ నివారణ చర్యలపై ఇరు దేశాల నేతల చర్చ

న్యూఢిల్లీ,మార్చి20(ఆర్ఎన్ఎ):

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఫోన్ కాల్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రష్యా ప్రజల శాంతి, పురోగతి, శ్రేయస్సును ఆకాంక్షించారు. ఇరువురు నాయకులు రానున్న రోజుల్లో భారత్, రష్యాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు. వారు రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ఇందుకు సంబంధించిన పోస్ట్ చేశారు. 'రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడాను. రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికైనందుకు అభినందనలు తెలియ జేశాను. రాబోయే రోజుల్లో భారత్-రష్యా ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు కలిసి పనిచేయడానికి నిర్ణయించాం' అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికలలో పుతిన్ అద్భుతమైన విజయం సాధించారు. 70 శాతం ఎలక్టోరల్ ప్రొటోకాల్‌ల ప్రాసెసింగ్ ఆధారంగా అత్యధికంగా 87.17 శాతం ఓట్లు సాధించి, పుతిన్ దేశ నాయకుడిగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. రన్నరప్‌గా నిలిచిన కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి నికోలాయ్ ఖరిటోనోవ్ 4.1 శాతం ఓట్లు పొందగా, న్యూ పీపుల్ పార్టీకి చెందిన వ్లాడిస్లావ్ దావన్‌కోవ్ 4.8 శాతంతో మూడో స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌ని ఉపయోగించారు. మొదటిసారిగా దీనిని అమలు చేశారు.ఇకపోతే ఏడాదికిపైగా సాగుతున్న ఉక్రెయిన్ - రష్యా యుద్ధ నేల అధినేతలతో ప్రధాని మోదీ బుధవారం సుదీర్ఘంగా మాట్లాడారు. ఇరు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న సమయంలో తొలుత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్లో మాట్లాడి.. తరువాత ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు వోలోదమిర్ జెలెన్స్కీతో ఫోన్లో సంభాషించారు. పీఎంవో తెలిపిన వివరాల ప్రకారం.. జెలెన్స్కీతో ప్రధాని మోదీ ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతంపై ప్రధానంగా చర్చించినట్లు, ఉక్రెయిన్ - రష్యా యుద్ధాన్ని ఆపి దౌత్య చర్చలకు రావాలని మోదీ కోరినట్లు తెలుస్తోంది. శాంతియుత చర్చల కోసం భారత్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ ప్రజలకు భారత్ చేస్తున్న మానవతా సాయాన్ని అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రశంసించారు. ఇరు దేశాలు ఎప్పటికీ పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. 2023 మేలో జపాన్‌లోని హిరోషిమాలో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడిని కలిశారు. ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరువురు నేతలు వ్యక్తిగతంగా భేటీ కావడం అదే తొలిసారి. జెలెన్స్కీకి ఫోన్ చేసే కంటే ముందే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.

# వైకాపా విధ్వంస పాలనను అడ్డుకుందాం

- ఎన్నికల్లో ఓటమి కోసం కలసి పనిచేద్దాం
- ప్రజలకు చంద్రబాబు పిలుపు
- ఓటు నమోదు సద్వినియోగం చేసుకోవాలని వినతి

అమరావతి,మార్చి20(ఆర్ఎన్ఎ):

రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైకాపాను ఇంటికి పంపేందుకు పౌరులు బాధ్యత తీసుకుని ముందడుగు వేయాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. జనం నమ్మకం కోల్పోయిన జగన్.. ఎన్నికల్లో అక్రమాలనే నమ్ముకున్నారని మండిపడ్డారు. వైకాపా ఎన్నికల కుట్రలను అడ్డుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఏప్రిల్ 15 వరకు ఓట్ల నమోదుకు ఉన్న అవకాశాన్ని యువత వినియోగించుకోవాలన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులతో వైకాపా అక్రమాలకు చెక్ పెట్టాలని సూచించారు. డబ్బు పంపిణీ, ఓటర్లను ప్రలోభ పెట్టడం, ప్రభుత్వ ఉద్యోగులతో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయించడం, ప్రత్యర్థి పార్టీలపై తప్పుడు ప్రచారం చేయడం వంటి కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలు తమ దృష్టికి వచ్చిన ప్రతి తప్పును యాప్ ద్వారా అత్యంత సులభంగా ఈసీ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని చెప్పారు. యువత తమ భవిష్యత్ కోసం సమర్థవంతమైన నాయత్వాన్ని గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏప్రిల్ 15 వరకు ఓట్ల నమోదుకు ఉన్న అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూసీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులతో వైసిపి అక్రమాలకు చెక్ పెట్టాలని సూచించారు. డబ్బు పంపిణీ, ఓటర్లను ప్రలోభ పెట్టడం, ప్రభుత్వ ఉద్యోగులతో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయించడం, ప్రత్యర్థి పార్టీలపై తప్పుడు ప్రచారం చేయడం వంటి కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలు తమ దృష్టికి వచ్చిన ప్రతి తప్పును యాప్ ద్వారా అత్యంత సులభంగా ఈసీ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని చెప్పారు. యువత తమ భవిష్యత్ కోసం సమర్థవంతమైన నాయత్వాన్ని గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## స్పై యాక్షన్ సిరీస్ 'సిటాడెల్'



**నటి సమంత పోస్టర్ విడుదల**

ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే రూపొందిస్తున్న మరో స్పై యాక్షన్ సిరీస్ 'సిటాడెల్'. ఇందులో వరుణ్ ధావన్, సమంత జంటగా నటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకి 'సిటాడెల్: హనీ బన్నీ' అనే టైటిల్‌ని ఖరారు చేస్తూ పోస్టర్‌ని విడుదల చేసింది నిర్మాణ సంస్థ. బాలీవుడ్ ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ నిర్వహించిన ప్రైమ్ వీడియో ప్రెజెంట్స్ కార్యక్రమంలో ఈ వివరాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ...'నేనింతగా యాక్షన్ చేస్తానని ఏనాడూ ఊహించలేదు. కనీసం ఇందులో భాగమవుతానని చివరిక్షణం వరకూ అనుకోలేదు. ఈ సిరీస్ కోసం శారీరకంగా ఎంతో శ్రమించా. రాజ్, డీకే చాలా ప్రతిభావంతులు. అమెరికన్ 'సిటాడెల్'ని భారతీయ ప్రేక్షకులకు అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది' అంటూ చెప్పుకొచ్చింది. 'ఇదొక అద్భుతమైన స్పై యాక్షన్ థ్రిల్లర్. ఇందులోని సన్నివేశాలు, ప్రేమకథ ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి' అని తెలిపింది సిరీస్ బృందం. కే కే మేనన్, సిమ్రాన్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ ప్రాజెక్టు అమెజాన్ ప్రైమ్‌లో త్వరలో విడుదల కానుంది.

## బుచ్చిబాబు సినిమా షురూ

**రామ్‌చరణ్‌తో ఆర్‌సి-16గా మొదలు**

**తరలివచ్చిన సినీ ప్రముఖులు**

'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్‌చరణ్ ఓ ప్రాజెక్ట్ ఓకే చేసిన క్రమంలో.. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. ప్రముఖ దర్శకుడు శంకర్, సుకుమార్, చిరంజీవి, అల్లు అరవింద్, బోనీకపూర్‌తోపాటు పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని చిత్రబృందానికి అభినందనలు తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం రామ్‌చరణ్ మాట్లాడారు. అతిథులకు కృతజ్ఞతలు చెప్పారు. బుచ్చిబాబు రాసిన కథ తనకెంతో నచ్చిందన్నారు. ప్రేక్షకులు తప్పకుండా ఎంటర్‌టైన్ అవుతారన్నారు. 'ఉప్పెన' తర్వాత బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. స్పోర్ట్స్ డ్రామాగా... గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమా సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. రామ్‌చరణ్ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండనుంది. జాన్వీకపూర్ కథానాయిక. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. ఆర్‌సి16గా ఇది ప్రచారంలో ఉంది. 'పెద్ది' టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. త్వరలోనే రెగ్యులర్ షూట్ మొదలు కానుంది. రామ్‌చరణ్ ప్రస్తుతం 'గేమ్ ఛేంజర్' పనుల్లో బిజీగా ఉండగా, 'దేవర' కోసం జాన్వీ వర్క్ చేస్తున్నారు. ఈ ఓపెనింగ్ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి, నిర్మాత అల్లు అరవింద్, నిర్మాత బోనీ కపూర్, దర్శకుడు సుకుమార్, హీరోయిన్ జాన్వీ కపూర్, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్.. అలాగే ప్రస్తుతం రామ్ చరణ్‌తో సినిమా చేస్తోన్న డైరెక్టర్ శంకర్ వంటి ప్రముఖులెందరో హాజరయ్యారు. వీరంతా ఉన్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా రామ్ చరణ్, జాన్వీ కపూర్ కలిసి ఉన్న ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారాయి. ఈ ప్రారంభోత్సవానికి సంబంధించిన ఫొటోలను మెగా ఫ్యాన్స్ షేర్ చేస్తూ.. టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతున్నారు.





# గుంటూరు కారంతో క్రికెటర్ అశ్విన్ ఫిదా

మహేశ్‌బాబు నటించిన సరికొత్త చిత్రం 'గుంటూరు కారం'పై భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల వర్షం కురిపించారు . ఇదొక వినోదాత్మక చిత్రమన్నారు. తనకెంతో నచ్చిందన్నారు. ప్రధాన నటీనటుల డ్యాన్స్ చూసి ఆశ్చర్యపోయానన్నారు. 'మహేశ్ నటించిన 'గుంటూరుకారం' చూడకపోతే చూడండి. ఎంటర్‌టైనింగ్ మూవీ. శ్రీలీల డ్యాన్స్ అదరగొట్టేసింది. మహేశ్‌బాబు మంచి డ్యాన్సర్. ఆయనతో కలిసి శ్రీలీల అద్భుతంగా డ్యాన్స్ చేసింది అని ఓ ఇంటర్వ్యూలో అశ్విన్ చెప్పారు. మహేశ్‌బాబు, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వచ్చిన మూడో చిత్రమిది. తల్లి సెంటిమెంట్‌తో యాక్షన్ డ్రామాగా దీనిని తీర్చిదిద్దారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు. ప్రకాశ్‌రాజ్, జగపతిబాబు, రమ్యకృష్ణ, జయరాం, మురళీ శర్మ, రావు రమేశ్ కీలకపాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మంచి స్పందనలు సొంతం చేసుకుంది. 'కుర్చీమడతపెట్టి' పాటలో మహేశ్‌బాబు – శ్రీలీల డ్యాన్స్ అభిమానులను ఉర్రూతలూగించింది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రస్తుతం ఇది అందుబాటులో ఉంది.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com